



మేయర్‌గా తొలి కౌన్సిల్ సమావేశం నిర్వహణకు సిద్ధమైన పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్న ఎమ్మెల్యేలు పల్లా, వెలగపూడి, విష్ణుకుమార్‌రాజు, ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద

విశాఖ కేంద్రంగా ఎకనామిక్ రీజియన్

- అనకాపల్లి, అల్లూరి సహా ఎనిమిది జిల్లాలతో ఏర్పాటు
- పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం సుమారు లక్ష ఎకరాలు సమకూర్చనున్న ప్రభుత్వం
- విశాఖ-కాకినాడ మధ్య బీచ్ రోడ్
- 2028-30 నాటికి విశాఖ మెట్రో ప్రాజెక్టు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నానికి సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించనున్నట్టే... ఇటు వైపు కాకినాడ వరకూ బీచ్ రోడ్డును నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానం చేయాలని సూచించారు. అమరావతిలో శుక్రవారం జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో విశాఖ కేంద్రంగా ఎనిమిది జిల్లాలతో ఏర్పాటుచేయబోయే 'ఎకనామిక్ రీజియన్‌'పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఏయే జిల్లాలంటే...?

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి,అల్లూరి సీతారామరాజు జిల్లాలను ఎకనామిక్ రీజియన్‌గా ఏర్పాటు చేస్తారు.ఈ జిల్లాలో ఆర్థిక వ్యవహారాలు పెరిగేలా...తద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటారు. ఈ రీజియన్‌లో వివిధ పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం సుమారు లక్ష ఎకరాలను సమకూరుస్తారు. ఐటీ రంగంలో లక్షల మందికి ఉపాధి కల్పించేలా స్టార్టప్‌లు, డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ కేంద్రాలు నెలకొల్పుతారు. పోర్టులు, ఐటీ, పర్యాటకం, హెల్త్ కేర్, వ్యవసాయం, పట్టణీకరణ రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయా రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు. 2028-30 నాటికి విశాఖపట్నంలో 77 కి.మీ. పొడవున మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

వాడీవేడిగా కౌన్సిల్

10 గంటలపాటు సుదీర్ఘంగా సాగిన సమావేశం



కౌన్సిల్‌లో టీడీపీ, వైసీపీ కార్పొరేటర్ల నడుమ వాగ్వాదం



ప్రసంగిస్తున్న మేయర్ పీలా శ్రీనివాస్

- కమిషనర్‌ను నియమించేలా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలి: ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు
- శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యూ లీజు ప్రతిపాదనపై చర్చ
- జీవీఎంసీ ఆస్తులను ప్రైవేటుకు కట్టబెట్టేస్తున్నారని వైసీపీ అభ్యంతరం
- స్పోర్ట్స్ ఎరీనా, ఆక్వా స్పోర్ట్స్‌ను కారుచౌకగా ఎలా కట్టబెట్టారంటూ కూటమి ఎదురుదాడి
- స్మార్ట్ సిటీ గడువు ముగిసినా కొనసాగించడంపై సభ్యుల అభ్యంతరం
- కమిషనర్‌ను నియమించాలంటూ వైసీపీ ప్లకార్డులు ప్రదర్శన

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం వాడీవేడిగా జరిగింది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి తొమ్మిది గంటల వరకూ సాగింది. ప్రధాన అజెండాలోని 24 అంశాలతోపాటు టేబుల్ అజెండాలోని నాలుగు అంశాలను కౌన్సిల్ ఆమోదించగా, ప్రధాన అజెండాలోని మూడు అంశాలు, టేబుల్ అజెండాలోని రెండు అంశాలను వాయిదా వేసింది.

పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారితోపాటు, ఆపరేషన్ సిందూర్‌లో అశువులుబాసిన వీరజవాన్లకు సంతాప తీర్మానాలతో కౌన్సిల్ ప్రారంభమైంది. అనంతరం సమావేశాన్ని

28 అంశాలు ఆమోదం, ఐదు వాయిదా

- జీవీఎంసీలో ఘోస్ట్ ఉద్యోగులు ఉంటే వారి సంగతి తేల్చండి: ఎమ్మెల్యే పల్లా
- త్వరలోనే కమిషనర్ నియామకం

ప్రారంభిస్తున్నట్టు మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రకటించగానే ఇన్‌చార్జి కమిషనర్ లేకుండా కౌన్సిల్ సమావేశం జరగడం సరికాదని వైసీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. దీంతో టీ బ్రేక్ ఇస్తున్నట్టు మేయర్ ప్రకటించారు. అనంతరం ఇన్‌చార్జి కమిషనర్, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ కౌన్సిల్ హాలుకు చేరుకోవడంతో సమావేశాన్ని ప్రారంభించారు. మొదట జీరో అవర్ కావాలని వైసీపీ సభ్యులు కోరడంతో గంటసేపు అవకాశం ఇస్తున్నట్టు మేయర్ ప్రకటించారు. వైసీపీకి చెందిన ... మిగతా 8వ పేజీలో

ఎంవీవీ, ఎంకే అపార్టుమెంట్‌కు నీటి సరఫరాపై రచ్చ

86వ వార్డు పరిధి కూర్మన్నపాలెంలో నిర్మించిన ఎంవీవీ, ఎంకే అపార్టుమెంట్‌కు నీటి కనెక్షన్ ఇచ్చే అంశంపై కౌన్సిల్‌లో హాట్‌హాట్‌గా చర్చ జరిగింది. దీనిపై 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ మాట్లాడుతూ ఎంవీవీ, ఎంకే అపార్టుమెంట్ నిర్మాణంలో అనేక ఉల్లంఘనలు జరగడంతోపాటు నాలా కింద రూ.పది కోట్లు వరకు బకాయి ఉన్నందున నీటి కనెక్షన్ ఇవ్వడానికి వీల్లేదన్నారు. దీనికి 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు, సీపీఐ కార్పొరేటర్ ఏజే స్టాలిన్‌లు జీవీఎంసీ ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇచ్చినందున నీటి సరఫరా చేయాలని, లేనిపక్షంలో అందులో నివాసం ఉండేవారు ఇబ్బందిపడతారని మేయర్‌ను కోరారు. జనసేనకు చెందిన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావులు మాట్లాడుతూ శ్మశానం, ఏలేరు కాలువ బఫర్ జోన్ కబ్జా చేయడంతోపాటు నాలా చెల్లించలేదని, అయినప్పటికీ ప్లాన్, ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీచేసిన అధికారులు ఎవరో గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నాలా చార్జీలు కట్టిన తర్వాతే నీటి సరఫరాపై ఆలోచన చేయాలని కోరడంతో ఆ అంశాన్ని వాయిదావేశారు.

కోరమాండల్‌కు శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యూ

జీవీఎంసీకి చెందిన శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యూ (ఫస్ట్ రిఫరల్ యూనిట్)ను కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు 30 ఏళ్ల లీజుకు అప్పగించడంతోపాటు నామమాత్రపు యూజర్ చార్జీలు వసూలు చేసుకునేందుకు అనుమతించే అంశంపై కౌన్సిల్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. దీనివల్ల ప్రజలకు ఉచిత వైద్యం దూరమైపోతుందని, జీవీఎంసీ ఆస్తులను ప్రైవేటుకి ధారాదత్తం చేయడం సరికాదని 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై టీడీపీకి చెందిన 56, 63 వార్డుల కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, గల్లా పోలిపల్లి మాట్లాడుతూ రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనాతోపాటు రూ.ఏడు కోట్లు వ్యయంతో ఆధునీకరించిన బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్ కాంప్లెక్స్‌ను వైసీపీ హయాంలో అస్మదీయులకు ఉదారంగా కట్టబెట్టుకున్నారని, మల్కాపురం ఎఫ్ఆర్‌యూను సీఎస్ఆర్ కింద ఉచితంగా సేవలందించే సంస్థకు అప్పగిస్తుంటే అభ్యంతరం తెలపడం సరికాదన్నారు. దీనికి ఇన్‌చార్జి కమిషనర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ వివరణ ఇస్తూ ఎఫ్ఆర్‌యూ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రతిపాదన మంచిదని, దీనిని ఆమోదించి, ఏమైనా సేవల్లో లోపాలు ఉంటే కౌన్సిల్‌లో పెట్టి రద్దు చేద్దామని హామీ ఇచ్చారు.

పార్కుల కబ్జాపై కార్పొరేటర్ నిరసన



పార్కుల కబ్జాపై కుర్చీపై నిల్చుని నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ మువ్వల లక్ష్మి

జీవీఎంసీ 20వ వార్డులోని ఈస్ట్ పాయింట్ కాలనీలో సాయిబాబా సేవ పేరుతో రెండు పార్కులను కొందరు కబ్జా చేశారని, వారిని ఖాళీ చేయించి వాటిని స్థానిక కాలనీ అసోసియేషన్‌కు అప్పగించాలని స్థానిక కార్పొరేటర్ మువ్వల లక్ష్మి డిమాండ్ చేశారు. పార్కుల కబ్జాపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాన్ని ఆమె కౌన్సిల్ సమావేశంలో ప్రదర్శించారు. గతంలో ఇలాగే కబ్జా చేశారని, దానిపై ఫిర్యాదులు చేస్తే జీవీఎంసీ చర్యలు తీసుకుందని, ఇప్పుడు కొందరు నాయకుల సాయంతో మళ్లీ కబ్జా చేశారని, వారిని ఖాళీ చేయించాలని ఆమె కుర్చీ ఎక్కి మరీ డిమాండ్ చేశారు.

రేషన్ బియ్యం పక్కదారి

పౌరసరఫరాల గోదాము నుంచి రైస్ మిల్లులకు...

ఆనందపురం మండలం పెద్దిపాలెంలో రెండు మిల్లులపై భీమిలి ఆర్డీవో నేతృత్వంలో దాడులు

- 82.4 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం
- అనకాపల్లి, విజయనగరం జిల్లాల గోదాముల నుంచి వచ్చిన సరుకుగా నిర్ధారణ
- శ్రీబాలాజీ, శ్రీసాయి రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు
- రెండింటినీ సీజ్ చేసిన అధికారులు



ఆనందపురం మండలం పెద్దిపాలెంలోని శ్రీబాలాజీ రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న భీమిలి ఆర్డీవో, ఆనందపురం తహశీల్దారు శ్యాంప్రసాద్ తదితరులు



మిల్లులో రేషన్ బియ్యం బ్యాగులు

విశాఖపట్నం/ఆనందపురం/భీమునిపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): పౌర సరఫరాల గోదాముల నుంచి రేషన్ డిపోలకు వెళ్లాల్సిన బియ్యాన్ని దారిమళ్లించిన వ్యవహారం బట్టబయలైంది. పక్కా సమాచారంతో భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ నేతృత్వంలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులు గురువారం రాత్రి ఆనందపురం మండలం పెద్దిపాలెంలోని శ్రీబాలాజీ, శ్రీసాయి రైస్ మిల్లులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 82.33 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఇందులో పౌర సరఫరాల గోదాముల నుంచి నేరుగా వెళ్లిన బియ్యం 55.12 టన్నులు, ఇతర మార్గాల ద్వారా సేకరించింది 22.318 టన్నులు, పాలిష్ చేసి రాశులుగా పోసి ఉన్నది ఐదు టన్నులుగా గుర్తించి, సీజ్ చేశారు. శ్రీబాలాజీ రైస్ మిల్లులో గోదాముల నుంచి వెళ్లిన బియ్యం 24.4 టన్నులు, ప్లాస్టిక్ బ్యాగులలో వచ్చినవి 21.4 టన్నులు, పాలిష్ చేసినవి ఐదు టన్నులు ఉన్నాయి. శ్రీసాయి ... మిగతా 6వ పేజీలో

లక్ష్యం దాటిన రిజిస్ట్రేషన్లు

ఆశాజనకంగా లావాదేవీలు



- మే నెలలో రూ.205.09 కోట్ల ఆదాయం
- స్లాట్ విధానంపై కక్షిదారుల సంతృప్తి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కొత్త ఉత్సాహంతో పనిచేస్తోంది. పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏమిటో చాలా స్పష్టంగా అర్థం కావడంతో ఎవరికి ఎక్కడ ఆసక్తి ఉంటే అక్కడ స్థిరాస్తులు కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అటు అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేస్తూ, ఇటు విశాఖపట్నాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంగా ఉన్నత స్థానంలో నిలపడానికి కృషిచేస్తున్న విషయాన్ని అంతా గమనిస్తున్నారు. టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు ఇక్కడ కార్యాలయాల ప్రారంభానికి ముందుకు రావడంతో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖలో సొంత ఇల్లు సమకూర్చుకోవాలనే కోరిక ఉన్న వారి శక్తి మేరకు ఫ్లాట్లు కొనడానికి ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ... మిగతా 6వ పేజీలో



కార్యాలయాల వారీగా ఆదాయం...

కార్యాలయం	లక్ష్యం	సాధించినది	డాక్యుమెంట్లు
భీమునిపట్నం	రూ.12.03 కోట్లు	రూ.10.86 కోట్లు	627
సూపర్‌బజార్ ఆఫీసు	రూ.49.71 కోట్లు	రూ.38.09 కోట్లు	1,216
గాజువాక	రూ.19.17 కోట్లు	రూ.42.25 కోట్లు	756
గోపాలపట్నం	రూ.10.44 కోట్లు	రూ.8.84 కోట్లు	579
ద్వారకానగర్	రూ.21.35 కోట్లు	రూ.17.11 కోట్లు	701
మధురవాడ	రూ.47.13 కోట్లు	రూ.52.09 కోట్లు	903
ఆనందపురం	రూ.11.74 కోట్లు	రూ.10.45 కోట్లు	609
పెదగంట్యాడ	రూ.17.14 కోట్లు	రూ.13.16 కోట్లు	949
పెందుర్తి	రూ.14.46 కోట్లు	రూ.12.23 కోట్లు	620

యారాడ బస్సుకు తప్పిన ప్రమాదం

బ్రేక్‌లు ఫెయిలై తుప్పల్లోకి దూసుకువెళ్లిన వైనం



బ్రేకులు ఫెయిలై ముళ్లపొదల్లోకి దూసుకువెళ్లిన ఆర్టీసీ బస్సు

మల్కాపురం/సింధియా, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): గాజువాక డిపోకు చెందిన బస్సు (నంబర్ 16)కు శుక్రవారం రాత్రి ప్రమాదం తప్పింది. దాదాపు 20 మంది ప్రయాణికులతో సింధియా నుంచి యారాడ వెళుతున్న బస్సు... గ్రామ సమీపానికి వెళ్లేసరికి బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో రోడ్డుపక్కనున్న ముళ్లపొదల్లోకి దూసుకువెళ్లింది. ఆ సమయంలో ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనకు గురై పెద్దపెద్ద కేకలు వేశారు. కొంత దూరం వెళ్లిన తరువాత బస్సు ఆగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే గ్రామస్థులు సంఘటనా స్థలికి చేరుకుని ప్రయాణికులను జాగ్రత్తగా కిందకు దించారు. అదే ఈ బస్సు కొండ మీద ఉన్నప్పుడు బ్రేక్ ఫెయిలైనట్టయితే పెనుప్రమాదం సంభవించేదని, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉండాలంటే కండీషన్ ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలని ప్రయాణికులు పలువురు కోరుతున్నారు.

యోగాకు 5 లక్షల మంది సమీకరణ

- విశాఖపట్నం జిల్లా నుంచి 3.5 లక్షలు, అనకాపల్లి నుంచి లక్ష, విజయనగరం నుంచి 30 వేలు, శ్రీకాకుళం నుంచి 20 వేల మంది...
- ప్రతి ఒక్కరికి టీషర్టు, మ్యాట్
- తరలింపునకు 8,000 బస్సులు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఈనెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఐదు లక్షల మంది పాల్గొనేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. విశాఖపట్నం జిల్లా నుంచి మూడున్నర లక్షల మందిని, అనకాపల్లి జిల్లా నుంచి 1.5 లక్షల మందిని, విజయనగరం నుంచి 30 వేలు, శ్రీకాకుళం జిల్లా నుంచి 20 వేల మందిని సమీకరించనున్నారు. ఐదు లక్షల మందికీ టీషర్టు (యోగా ప్రదర్శనతో కూడిన లేబుల్), మ్యాటు సరఫరా చేస్తారు. టీషర్టులు, మ్యాట్లు ఢిల్లీ నుంచి రెండు రోజుల్లో నగరానికి రానున్నాయి. వాటిని ఏయూ జిమ్నాజియం స్టేడియంలో భద్రపరచి, 15వ తేదీ తరువాత అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తారు. యోగా ప్రదర్శనకు ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు బీచ్‌రోడ్ పొడవునా 29 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నారు. మరో నాలుగు ఇండోర్ స్టేడియాలు గుర్తించారు. నగరం, పొరుగు జిల్లాల నుంచి అభ్యాసకులు 21వ తేదీ తెల్లవారుజామున ఐదు గంటలకల్లా బీచ్ రోడ్డులో కేటాయించిన కంపార్టుమెంట్లకు చేరుకోవాలి. ఇందుకు ఆరు వేల ఆర్టీసీ బస్సులు, మరో రెండు వేల ప్రైవేటు బస్సులు, పెద్ద సంఖ్యలో ఆటోలు, చిన్నపాటి వాహనాలు ఏర్పాటుచేస్తున్నారు. వాటి కోసం బీచ్ పొడవునా 51 పార్కింగ్‌కేంద్రాలు గుర్తించారు. నగరంలో జన సమీకరణ బాధ్యతలు అన్ని ప్రభుత్వ శాఖలు, జీవీఎంసీ యూసీడీ, పాఠశాల విద్యా శాఖ, ఇంటర్ బోర్డు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు, వర్సిటీ అధికారులకు అప్పగించారు. 21వ తేదీ ఉదయం 7.15 గంటలకు ప్రారంభం కానున్న ప్రదర్శన 8.15 గంటలకు ముగుస్తుంది.



ఎన్ఏడీ ఎస్ఎస్‌టీఎల్ వద్ద అరహోవా డిజిటల్ కేంద్రంలో డీఎస్సీ పరీక్ష రాసేందుకు వెళ్తున్న అభ్యర్థులు

డీఎస్సీ రాత పరీక్షలు ప్రారంభం

- తొలి రోజు ఏడు కేంద్రాల్లో నిర్వహణ
- 88.39 శాతం హాజరు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ రాత పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో తొలిరోజు ఏడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. మొత్తం 2,447 మంది అభ్యర్థులకుగాను 2,163 మంది (88.39 శాతం) పరీక్షకు హాజరయ్యారు. నాన్ లాంగ్వేజ్ కేటగిరీలో గణితం, ఫిజికల్ సైన్స్ (ఆంగ్ల మాధ్యమం), లాంగ్వేజ్ కేటగిరీలో తెలుగు, హిందీ సబ్జెక్టులకు రాత పరీక్ష నిర్వహించారు. ఉదయంపూట పరీక్షకు 1,435 మందికిగాను 1,278 మంది, మధ్యాహ్నం 1,012 మందికిగాను 885 మంది హాజరయ్యారు. అభ్యర్థులను గంట ముందుగానే కేంద్రాల్లోకి అనుమతించారు. డీఈవో ప్రేమ్‌కుమార్ ఒక కేంద్రాన్ని తనిఖీ చేశారు.


అభ్యర్థి హాల్ టికెట్ పరిశీలిస్తున్న అధికారి

ప్రశాంతంగా డీఎస్సీ

సాగర్‌నగర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్ కళాశాలలో డీఎస్సీ పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులను ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2.30 వరకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఈ కేంద్రంలో రెండు సెషన్‌లలో నిర్వహించిన పరీక్షకు ఉదయం 200 మందికి గాను 173 మంది, మధ్యాహ్నం 200 మందికి గాను 188 మంది హాజరయ్యారు. గాయత్రీ కళాశాల ప్రిన్సిపాల్ బోసు పరీక్షలను పర్యవేక్షించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఎన్. చక్రపాణి, పి. శ్రీనివాస్ పరిశీలించారు.

మూడో విడత చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి మూడవ విడత సమర్పించనున్న చందనం అరగదీత శుక్రవారం నుంచి ప్రారంభించారు. తొలుత ఆలయ బాండాగారంలో గంగధార నీటిలో నానబెట్టి ఉంచిన గంధపు ముక్కలను బయటకు తీశారు. వాటిని అంతరాలయంలో స్వామివారి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. తరువాత ఆలయ నాల్గవ తరగతి సిబ్బంది పన్నెండు ప్రత్యేక శిలలపై చందనం అరగదీతను ప్రారంభించారు. మొదటి రోజు 34 కిలోల చందనం అరగతీయగా ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి, బాండాగారంలో భద్రపరిచారు.

అప్పన్నకు ఆర్జిత సేవలు


గరుడ వాహనంపై స్వామివారు

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలను శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన,పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం కల్యాణ క్రతువు జరిపారు.అలాగే రజిత గరుడ వాహనంపై ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉంచి షోడశోపచారాలు సమర్పించారు. నృసింహ అష్టోత్తర శతనామావళితో పూజలు చేశారు.

ధ్వజ స్తంభం పునఃప్రతిష్ఠాపన రేపు

భీమునిపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శివ కేశవ ఆలయ ఆవరణలో ఉన్న అతి పురాతన కాత్యాయిని సహిత భీమేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 8న ధ్వజ స్తంభం పునఃప్రతిష్ఠాపన జరగనున్నట్టు హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ నాయకుడు మైలపల్లి షణ్ముఖరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయ ధ్వజ స్తంభం జీర్ణావస్థకు చేరుకోవడంతో అర్చకుడు ఏడిద శ్రీనివాస శర్మ విజ్ఞప్తి మేరకు పట్టణ ప్రముఖులు గురునాథ్ గుప్తా, విజయలక్ష్మి దంపతులు నూతన ధ్వజ స్తంభం ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. ఈమేరకు 8న నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఆక్రమణలో జూపార్కు గెడ్డ


డెబ్రిస్‌తో నిండిపోయిన కాలువ

సాగర్‌నగర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : సాగర్‌నగర్ సమీపంలోని తాటిచెట్లపాలెం శివారులో జూప్రహరీ లోపల నుంచి ప్రవహిస్తున్న గెడ్డ ఆక్రమణకు గురవుతోంది. ఈ గెడ్డ ఒకప్పుడు జూలోపల పర్వతాలపై నుంచి వచ్చే స్వచ్ఛమైన నీటితో కళకళలాడుతూ ప్రవహించేది. ప్రస్తుతం జూ ప్రహరీ వద్ద కొందరు గెడ్డను భవన నిర్మాణ వ్యర్థాలతో నింపేసి, ఆక్రమ ణకు పాల్పడుతున్నారు. ఈ గెడ్డ తాటిచెట్లపాలెం కూడలిలో ఉన్న ప్రధాన గెడ్డలో కలు స్తుంది.గెడ్డ పొడవునా ఆక్రమణలు ఉండడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలు తొలగించి, గెడ్డను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

కలగానే నగరపాలెంలో కాజ్‌వే నిర్మాణం

- వైసీపీ పాలనలో ప్రతిపాదన
- నిధుల మంజూరులో నాటి ప్రభుత్వం నిర్లక్ష్యం
- వర్షాకాలంలో పది గ్రామాల ప్రజలకు అవస్థలు


కాజ్ వే నిర్మించాల్సిన ప్రాంతం (ఇన్‌సెట్లో) మాజీ మంత్రి ముత్తంశెట్టి వేసిన శిలాఫలకం

భీమునిపట్నం (రూరల్), జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నగరపాలెం వద్ద గోస్తనీ నదిపై కాజ్‌వే నిర్మాణం కలగానే మిగిలింది. ఎన్నో ఏళ్లుగా సుమారు పది గ్రామాల ప్రజలు ఈ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ గ్రామం వద్ద గోస్తనీ నది చిన్నపాయ మాదిరిగా ప్రవహిస్తోంది. కాజ్‌వే నిర్మాణానికి ఇక్కడి స్థలం అనుకూలంగా ఉంటుందని అధికారులు ఎంపిక చేశారు. కాజ్‌వే నిర్మిస్తే పద్మనాభం మండలంలోని సామయ్యవలస, మునివానిపాలెం తదితర గ్రామాలతో పాటు తగరపువలసకు ఆనుకుని ఉన్న సంగివలస,వలందపేట గ్రామాల ప్రజలు జాతీయ రహదారికి నేరుగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది. నగరపాలెం గ్రామాన్ని దీవీస్ కర్మాగారం దత్తత తీసుకోవడంతో వారు సామాజిక సేవా విభాగం నుంచి రూ.10 లక్షలు అందిస్తామని ప్రకటించారు. ఈమేరకు 2022లో అప్పటి మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కాజ్‌వే నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఇతర శాఖల మంత్రులు, అధికారులు హాజరయ్యారు. దివీస్ నిధులకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు జోడించి కాజ్‌వే నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కానీ నాటి నుంచి పనులు ప్రారంభం కాకుండా నిలిచిపోయాయి. కాజ్‌వే నిర్మాణం చేపడితే నగరపాలెం గ్రామాన్ని ఆనుకుని ఉన్న తాటితూరు ఉన్నత పాఠశాలకు ప్రస్తుతం నదిని దాటుకుని వెళుతున్న ఎంతోమంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కాజ్‌వే నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మామిడి వ్యాపారానికి కేంద్రంగా ఆనందపురం

- రోజుకి రెండు లారీల సరకు అమ్మకం
- రకాన్ని బట్టి క్రేటు ధర రూ. 500 నుంచి రూ. 600


మార్కెట్‌కు అమ్మకానికి తీసుకువచ్చిన మామిడి పండ్లు

ఆనందపురం,జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పూలకే కాదు.. మామిడి పండ్లకు కూడా ఆనందపురం మార్కెట్ కేంద్రంగా మారింది. ఒకవైపు వివిధ రకాల పూలు, మరోవైపు మామిడి పండ్ల అమ్మకాలతో ఈ జంక్షన్ కిటకిటలాడుతోంది. నియోజకవర్గంలోని మూడు మండలాలతో పాటు విజయనగరంలోని పలు ప్రాంతాల నుంచి రైతులు టన్నుల కొద్దీ మామిడి పండ్లు విక్రయానికి తీసుకువస్తున్నారు. ఈఏడాది విదేశాలకు మామిడి ఎగుమతులు ఎక్కువగా లేకపోవడంతో తోటల నుంచి నేరుగా ఆనందపురం జంక్షన్‌కు తీసుకువస్తున్నారు. పువ్వుల కొనుగోలుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వ్యాపారులు ఇక్కడికి రావడంతో మామిడి పండ్లకు గిరాకీ పెరిగింది. అర్ధరాత్రి 2 గంటల నుంచి పండ్ల లోడుతో వాహనాలు మార్కెట్‌కు చేరుకుంటున్నాయి. రోజుకి రెండు నుంచి మూడు లారీల వరకూ సరకులు అమ్ముడవుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. రకాన్ని బట్టి ఒక్కొక్క క్రేటు ధర రూ. 500 నుంచి రూ. 600 వరకూ విక్రయిస్తున్నారు. ఒక క్రేటులో సుమారు 60 నుంచి 70 పండ్లు ఉంటాయి.


బురదమయంగా ఉన్న రోడ్డు

బురదమయంగా రెడ్డిపల్లి రోడ్డు

పద్మనాభం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రెడ్డిపల్లి రోడ్డు బురదమయంగా మారడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పూర్తిగా శిథిలం కావడంతో ప్రస్తుతం పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే పనులు అసంపూర్తిగా ఉండడంతో వర్షం పడితే రోడ్డంతా బురదమయంగా మారుతోంది.

సమయపాలన లేని సిటీ బస్సులు

భీమునిపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : నగరం నుంచి పట్టణానికి రాకపోకలు సాగిస్తున్న సిటీ బస్సులు సమయపాలన లేకుండా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఇక్కడికి బీచ్ రోడ్ మీదుగా 900 కె, దొరతోట రహదారిలో 999 నంబరు బస్సులు నడుస్తుంటాయి. ఇవి ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు వెళతాయన్నది తెలియడం లేదు. స్థానికంగా ఆర్టీసీ కంట్రోలర్ గాని, బస్సుల రాకపోకలు తెలిపే బోర్డులు గాని ఇక్కడ బస్టాండ్‌లో ఏర్పాటు చేయలేదు. మధ్యాహ్నం లంచ్ అవర్‌లో బస్సులను బీచ్‌రోడ్‌లో వున్న పైలాన్ వద్దకు వెళ్లి ఆగుతాయి. సిబ్బంది భోజనం అనంతరం 999 సిటీ బస్సులు తిరిగి పాత బస్టాండ్‌లోకి రావడం లేదు. బీచ్‌రోడ్ నుంచి నేరుగా అనిల్ కాంప్లెక్స్ జంక్షన్ నుంచి నగరంలోకి వెళ్లిపోతున్నాయి. దీంతో పాత బస్టాండ్‌లో సిటీ బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

సీపీఐ నేత చంద్ర రాజేశ్వరరావుకు నివాళి



రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

మధురవాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్రోద్యమ నాయకుడు, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు అన్నారు. శుక్రవారం మధురవాడ పార్టీ కార్యాలయం వద్ద రాజేశ్వరరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 28 ఏళ్లుగా పార్టీకి సేవలందించిన చంద్ర అందరి గుండెల్లో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లి మేఘూరావు, పెంటపల్లి కాంతమ్మ, జి. వేలంగినిరావు, కేశవయ్య, వాండ్రాసి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : తొలితరం కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు తగరపువలసలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఏరియా కార్యదర్శి కె. రాంబాబు, సహాయ కార్యదర్శి ఎం. అప్పలరాజు, తదితరులు రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీకి, దేశానికి చంద్ర రాజేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కంచాలు వితరణ

తగరపువలస, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలసలోని కొండపేట అంగన్‌వాడీ కేంద్రానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు పడాల తాతబాబు తన సొంత నిధులతో కంచాలు, గ్లాసులను శుక్రవారం వితరణగా అందించారు. వీటిని అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మికి వార్డు నాయకులు వై. వెంకట్రావు, సత్యనారాయణ, సూరిబాబు, ఎం. పేరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎండాడ, సాగర్‌నగర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఏడీనగర్, సాగర్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. గొల్లల ఎండాడ, దసపల్లా లేఅవుట్, రాజీవ్‌నగర్, వైఎల్‌పీ లేఅవుట్, గుడ్లవానిపాలెం, ఓషన్ డ్రైవ్ లేఅవుట్ ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

పద్మనాభం : పద్మనాభం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రేవిడి ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖాధికారులు తెలిపారు. లింగన్నపేట, బొత్సపేట, బుడ్డివలస, బీఆర్ తాళ్లవలస గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

టెన్త్ విద్యార్థినులకు అభినందనలు

తగరపువలస, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన చిట్టివలస జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులను జనసేన పట్టణ అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి అభినందించారు. శుక్రవారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాలికలను, వారి తల్లులను ఆహ్వానించి నగదు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎస్ఐ పి. గౌరి, పాఠశాల హెచ్‌ఎం రోజా, జనసేన మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

ఐదో వార్డు సమస్యలపై వినతి

కొమ్మాది, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : తమ వార్డులోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. శుక్రవారం ఆమె ఇన్‌చార్జి కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులోని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని,రాజీవ్ గృహకల్ప, వైఎస్సార్ కాలనీ, జేఎన్ఎన్‌యూ ఆర్ఎం కాలనీల్లో యూజీడీ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. అలాగే చాలాచోట్ల సీసీ రోడ్లు, కాలువలు, సామాజిక భవనాలు శిథిలం కావడంతో వాటిని తొలగించి, కొత్తగా నిర్మించాలన్నారు. కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీల్లో పైప్‌లైన్ పనులను పూర్తిచేయాలని, నగరంపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలన్నారు.

కనీస సౌకర్యాలు కరువు

కొమ్మాది, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మధురవాడ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. మధ్య, పేద ప్రజలు అధికంగా నివసించడానికి ఈ ప్రాంతం అనువుగా ఉండడంతో ఇతర జిల్లాల నుంచి ఉద్యోగ, ఉపాధి నిమిత్తం అనేక మంది ఇక్కడికి వస్తున్నారు. అయితే నగరం విస్తరిస్తున్నంత వేగంగా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జాడ లేకపోవడంతో మధురవాడ ప్రాంతం మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడింది. ముఖ్యంగా రేవళ్లపాలెం రహదారిలోని భాస్కర్‌నగర్, పీఎంపాలెంలోని తులసీనగర్, ఎస్సీ, ఎస్టీ లేఅవుట్ తదితర ప్రాంతాల్లో కనీస సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు నిర్మించకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు.


కనీస వసతులు లేని పీఎంపాలెం కాలనీ


ఆరో వార్డులోని భాస్కర్‌నగర్‌లో మట్టి రోడ్డు

భీమిలి కొండపై 70 వేల విత్తన బంతులు

భీమునిపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని నృసింహస్వామి కొండపై 32 జాతులకు చెందిన 70వేల విత్తన బంతులను మిషన్ గ్రీన్ భీమిలి సభ్యులు శుక్రవారం జల్లారు. నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ (కళింగ)తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థకు చెందిన 25 మంది సభ్యులు చింత, వేప, కానుగ, సీతాఫలం, నేరేడు, రేగు, మర్రి, జామ తదితర రకాలకు చెందిన విత్తన బంతులను జల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మొక్కలను పెంచడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలు కూడా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భీమిలికి చెందిన నాయకులు ముమ్మిడిశెట్టి ఆదిత్య, గుల్లల వెంకటేష్, కాళ్ల సన్యాసిరావు, విజ్జపు సత్యనారాయణ, ముసునూరి సూర్య శ్రీనివాస్, కట్టమూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


పూర్తిగా శిథిలమై తుప్పలు, డొంకలతో ఉన్న మెట్లు

అధ్వానంగా మాధవధార మెట్ల మార్గం

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మాధవధార నుంచి సింహగిరికి వెళ్లే మెట్ల మార్గం అధ్వానంగా ఉంది. రవాణా సదుపాయం లేని రోజుల్లో ఈ మార్గం ద్వారానే భక్తులు సింహగిరికి చేరుకుని స్వామివారిని దర్శించుకునేవారు. ఆలయంలో పలు సేవలకు అవసరమైన సరకులను కూలీలు మెట్ల మార్గంలో మోసుకుని తీసుకువెళ్లేవారు. 1963లో సింహగిరికి ఘాట్ రోడ్డు నిర్మించిన తరువాత ఈ మార్గం దాదాపుగా మరుగునపడింది. ప్రస్తుతం కొందరు యువకులు ట్రక్కింగ్‌కు వినియోగిస్తుండగా, మరికొందరు కార్తీక మాసంలో వన భోజనాలకు పిక్నిక్ స్పాట్‌గా ఉపయోగిస్తున్నారు. పర్యాటకంగా నగరానికి చేరువగా ఉన్న ఈ సుందరమైన మార్గాన్ని దేవస్థానం అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో మెట్లన్నీ శిథిలావస్థకు చేరుకుని, రాళ్లు తేలాయి. అలాగే మార్గం మొత్తం తుప్పలు, డొంకలు పేరుకుపోయాయి. దీనివల్ల ట్రక్కింగ్‌కు వెళ్లే వారు అవస్థలు పడతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి మెట్ల మార్గాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.


వసతి గృహం లోపల అద్దంలా కనిపిస్తున్న వరండా

సుందరంగా బాలుర వసతి గృహం


నూతనంగా నిర్మించిన టాయిలెట్లు

మధురవాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మధురవాడలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రూ. 32 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇక్కడ 3 నుంచి 10వ తరగతి వరకు 300 మంది విద్యార్థులు ఉంటారు. వసతి గృహానికి విద్యార్థులు వచ్చేసరికి ప్రభుత్వం నూతన హంగులు సమకూర్చింది. తాగునీటి కోసం 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్‌ఓ ప్లాంటు, డార్మెంటరీలో సీలింగ్ ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అమర్చారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్లు నిర్మించారు. ప్రార్థన చేసుకోడానికి, అసెంబ్లీకి విశాలమైన స్థలాన్ని అద్దంలా తీర్చిదిద్దారు. అభివృద్ధి పనులు జరగడంతో ఈ ఏడాది అడ్మిషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని హాస్టల్ సంక్షేమాధికారి రమేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఖజానా శాఖలో 34 మంది బదిలీ

నిబంధనలకు విరుద్ధంగా చేశారంటూ ఆరోపణలు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఖజానా శాఖ పరిధిలో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా శుక్రవారం బదిలీలు చేపట్టారు. అన్ని కేడర్‌లు కలిపి 34 మందిని బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేశారని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఒకేచోట ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన వారిని బదిలీ చేయాలి. కానీ విశాఖలో ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన ఉద్యోగులు పలువురిని బదిలీల నుంచి తప్పించారని చెబుతున్నారు. అదేవిధంగా ఆప్షన్లకు భిన్నంగా వేరొకచోటకు బదిలీ చేశారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘం బేరర్ల పేరుతో కొందరు బదిలీ నుంచి మినహాయింపు పొందారని, దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదుచేస్తామని తెలిపారు. బదిలీల్లో జిల్లా అధికారులను కాదని రాష్ట్రస్థాయిలో కొందరు జోక్యం చేసుకోవడంతో గందరగోళం ఏర్పడిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. కాగా కార్యాలయంలో బదిలీలకు ఇప్పటికే 12 మందితో వేసిన కమిటీ ఆమోదం తెలిపింది. అయితే దాన్ని ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా మార్పులు చేశారు. శుక్రవారం బదిలీల సమయంలో 12 మంది కమిటీలో కేవలం ముగ్గురే హాజరుకావడంపై ఉద్యోగుల్లో అనుమానం వ్యక్తమైంది. బదిలీలకు సంబంధించి ఉన్నతాధికారి ఒత్తిడి తట్టుకోలేక జిల్లా ఖజానా అధికారి వై. సుధాకర్ సెలవుపై వెళ్లిపోయారు.

లక్ష్యం దాటిన రిజిస్ట్రేషన్లు

... 5వ పేజీ తరువాయి

మే నెలలో రిజిస్ట్రేషన్ల శాఖ లక్ష్యాన్ని దాటి మరీ ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రభుత్వం విశాఖ జిల్లాలో తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కలిపి రూ.203.68 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యం ఇవ్వగా వారు 101 శాతంతో 205.09 కోట్లు సాధించారు.

స్లాట్ విధానంతో మేలు

- జి.బాలకృష్ణ, డీఐజీ

ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానం అమలు చేయడం వల్ల కక్షిదారులు వారికి నచ్చిన సమయంలో వచ్చి వారి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని వెళుతున్నారు. ఉదయాన్నే వచ్చి సాయంత్రం వరకూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉండాల్సిన అవసరం లేకుండా పోయింది. అనుకోకుండా ఏదైనా సాంకేతిక సమస్య ఉత్పన్నమైతే అందరినీ పంపించేసి, సాయంత్రం ఐదు గంటల తరువాత రమ్మని చెప్పి, అప్పుడు వ్యవహారాలు పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం అన్ని కార్యాలయాల్లోను స్లాట్ విధానంలోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీనిపై అంతా సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

రేషన్ బియ్యం పక్కదారి

... 5వ పేజీ తరువాయి

రైస్ మిల్లుల్లో పౌర సరఫరాల గోదాముల నుంచి వెళ్లినవి 30.75 టన్నులు, ప్లాస్టిక్ బ్యాగులలో ఉన్నవి 0.918 టన్నులు స్వాధీనం చేసుకున్నారు. కాగా పౌర సరఫరాల గోదాముల నుంచి వెళ్లిన 106.7 టన్నుల బియ్యానికి సంబంధించిన ఖాళీ సంచులను గుర్తించారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన రెండు మిల్లులపై 7-ఎ క్రిమినల్ కేసు నమోదు చేశామని భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్ తెలిపారు. అక్రమ నిల్వలను ఆనందపురం పౌర సరఫరాల గోదాముకు తరలించిన తరువాత మిల్లులను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఆనందపురం తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. దాడుల సందర్భంగా వ్యాన్‌ను, ఆటోను సీజ్ చేశారు.

అనకాపల్లి, విజయనగరం నుంచి రేషన్‌బియ్యం

అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌర సరఫరాల గోదాముల నుంచి రేషన్ డిపోలకు వెళ్లాల్సిన బియ్యాన్ని రైస్‌మిల్లులకు తరలించినట్టు ఆర్డీవో, ఇతర అధికారులు గుర్తించారు. బియ్యం సంచులపై ఉన్న లేబుల్ ఆధారంగా అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌరసరఫరాల గోదాముల నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఇంకా డిపోల్లో కార్డుదారులకు డీలర్లు కిలోకు ఇంత అని లెక్కగట్టి డబ్బులిస్తుంటారు. అలా సేకరించిన బియ్యాన్ని బస్తాలకు ఉండే సీల్ విప్పకుండా చిరు వ్యాపారులకు విక్రయిస్తే...వారు రైస్‌మిల్లులకు అమ్ముతున్నట్టు గుర్తించారు. ఈ సమాచారాన్ని అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌరసరఫరాలకు తెలియజేయాలని అధికారులు నిర్ణయించారు. లేబుళ్ల ద్వారా ఏఏ డిపోలకు చెందిన సరుకో నిర్ధారణ చేసుకున్న తరువాత వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల అధికారులకు సూచించనున్నారు. గోదాముల నుంచి రైస్ మిల్లులకు సరుకు రవాణాలో కీలకపాత్ర పోషించే వ్యాన్ డ్రైవర్లపై కేసులు నమోదుచేయాలని ఆయా జిల్లాల అధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఇక్కడ అధికారులు నిర్ణయించారు.

తీరుమారని మిల్లర్లు

పెద్దిపాలెంలో మూడు రైస్ మిల్లులు ఉన్నాయి. ఈ మిల్లులపై ఎప్పటికప్పుడు అధికారులు దాడులు చేసి రేషన్ బియ్యం పట్టుకుని కేసులు నమోదుచేస్తున్నారు. కొన్ని కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అయినా మిల్లుల యజమానుల తీరులో మార్పులేదు. పౌర సరఫరాల శాఖ చట్టంలో సవరణల మేరకు రైస్ మిల్లు సీజ్ చేసిన తరువాత బ్యాంకు గ్యారంటీ చెల్లిస్తే వెంటనే తెరుచుకునే వీలుంది. దీనిని ఆసరాగా చేసుకుని మిల్లుల యజమానులు అక్రమ వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలావుండగా అధికారులు దాడి చేస్తారన్న విషయం తెలుసుకున్న మిల్లర్లు అప్రమత్తమై రెండు, మూడు లారీల్లో బియ్యం మరో ప్రాంతానికి తరలించినట్టు చెబుతున్నారు.

నిరుపయోగంగా బస్ షెల్టర్

» అందుబాటులోకి తెస్తే.. ట్రాఫిక్ సమస్యకు చెక్
» వనరులు ఉన్నా వాడుకోని ఆర్టీసీ



మద్దిలపాలెంలో రూ.20 లక్షలతో నిర్మించి ఉపయోగంలోకి తేకుండా వదిలేసిన బస్సు షెల్టర్

మద్దిలపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మద్దిలపాలెంలో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్ నిరుపయోగంగా మారింది. ఈ బస్‌షెల్టర్ నిర్మాణం చేసి మూడేళ్లు గడిచినా ఇప్పటి వరకు అందుబాటులోకి తీసుకొని రాలేదు. మద్దిలపాలెం డిపో ఎదురుగా బస్టాప్‌లలో ప్రయాణికులు పెరగడంతో అక్కడకు కొద్దిగా ముందుకు ఎంపీ నిధులు సుమారు రూ.20 లక్షలతో అధునాతనంగా షెల్టర్ నిర్మించారు. ఇసుకతోట నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు మద్దిలపాలెం జంక్షన్ వద్ద రెండు రోడ్డులకు విడిపోతాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, జగదాంబ, వన్‌టౌన్‌కు వెళ్లే బస్సులు నేరుగా వెళ్తాయి. ఎన్ఏడీ వైపు వెళ్లే బస్సులు మలుపు తిరిగి జాతీయ రహదారి మీదుగా ప్రయాణిస్తాయి. జగదాంబ వైపు వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ముందుకు ఈ షెల్టర్‌ను నిర్మించారు. అయితే ఇక్కడ బస్సులు ఆపకపోవడంతో మూడేళ్లగా బస్‌షెల్టర్ నిరుపయోగంగా మిగిలిపోయింది.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం..

నిరుపయోగంగా ఉన్న ఈ బస్‌షెల్టర్‌ను ఉపయోగంలోకి తీసుకొస్తే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ప్రస్తుతం సాయిరాం పార్లర్ వద్ద ఉన్న బస్టాప్‌ల వద్దే ఎన్ఏడీ, జగదాంబ వైపు వెళ్లే ప్రయాణికులు వేచి ఉంటున్నారు. రెండు వైపులా ప్రయాణించే ప్రయాణికులతో ఇక్కడ రద్దీగా ఉంటుంది. వీటికి తోడు ఆటోలు కూడా బస్టాప్‌లోనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. అంతేకాకుండా శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చే బస్సులు కూడా సాయిరాం పార్లర్ బస్టాప్ వద్దే ఆపడం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.

ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన షెల్టర్ వద్ద జగదాంబ వైపు వాహనాలకు స్టాప్ ఏర్పాటు చేస్తే సాయిరాం బస్టాప్ వద్ద వాహనాల లోడు తగ్గుతుంది. కేవలం ఎన్ఏడీ వైపు వాహనాలకు మాత్రమే ఇక్కడ స్టాప్ ఉంటే ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగదు. ఇదే ఉద్దేశంతో మూడేళ్ల కిందట ఇక్కడ షెల్టర్ నిర్మాణం చేశారు. కానీ ఆచరణలోకి మాత్రం తీసుకుని రాలేదు. పోలీస్ ఉన్నతాధికారులు ఆ దిశగా ఆలోచన చేస్తే షెల్టర్ ఉపయోగంలోకి రావడమే కాకుండా ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

20న తపాలా అదాలత్

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20న ఎంవీపీ కాలనీ పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో తపాలా అదాలత్ నిర్వహించనున్నట్టు విశాఖపట్నం రీజియన్ అసిస్టెంట్ డైరక్టర్ కేవీడీ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సమస్యలు, ఫిర్యాదులు పరిష్కారానికి ఈ అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని తపాలా వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 16 లోగా తమ సమస్యలను '118వ తపాలా అదాలత్, కేవీడీ సాగర్, అసిస్టెంట్ డైరక్టర్, పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్నం 530 017' చిరునామాకు పంపించాలని తెలిపారు. గడువు దాటిన తర్వాత వచ్చిన ఫిర్యాదులు/ వినతులు స్వీకరించడం సాధ్యం కాదని తెలిపారు.

18వ వార్డు సమస్యలపై కలెక్టర్‌కు కార్పొరేటర్ వినతి పత్రం



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ గొలగాని మంగవేణి

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ హరింధర్ ప్రసాద్‌కు 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలారావు శుక్రవారం వినతి పత్రం అందించారు. వార్డు పరిధిలోని అప్పుఘర్ వద్ద సముద్రతీరం సమీపంలో ఉన్న శ్మశానవాటికలో పచ్చదనం అభివృద్ధి చేయాలని, అలాగే వాటి సంరక్షణకు ఇద్దరు గార్డెనింగ్ సిబ్బందిని నియమించాలని కోరారు. శ్మశాన వాటికలో అభివృద్ధి, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల భవన నిర్మాణ వ్యర్థాలను గుట్టలుగా పోసేస్తున్నారని, దీన్ని అభివృద్ధి చేయడం ద్వారా అందంగా తయారు చేయాలని కోరారు.

ఏపీ ఎస్సీపీసీఆర్ నోటిఫికేషన్‌లో విద్యార్హతలు సడలించాలి

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షులు, సభ్యుల ఎంపికకు ఆహ్వానించిన దరఖాస్తులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత ఉందని, దీనిని సడలించి, గత నోటిఫికేషన్ మాదిరి విద్యార్హతలతో నూతనంగా దరఖాస్తులు ఆహ్వానించాలని చైల్డ్ రైట్ అవేర్నెస్ ఫోరం ప్రభుత్వాన్ని కోరినట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఫోరం న్యాయ సలహాదారు ప్రవీణాత్రినాధ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో విద్యార్హతల కన్నా, పదేళ్లు పిల్లలతో చేసిన సేవా కార్యక్రమాలను పరిశీలించి, తొలుత వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్న విషయమై వివిధ కోర్టుల తీర్పులను పరిశీలించాలని కోరారు.

సినిమా గైడ్

- **హౌస్‌ఫుల్-3** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **గది** : రమాదేవి
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 20, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 32, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 40, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 17, క్యారెట్ 36 దొండకాయలు 28, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 84, అల్లం (పాతది)52, బరబాటి 36, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, బద్దచిక్కుడు 44,దోస కాయలు 18, వె ల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 140, కీర దోస 36, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 40, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	535
విజయనగరం	539
శ్రీకాకుళం	539

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	90
లైవ్ ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



బాధిత కుటుంబాలకు చెక్‌లను అందజేస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సిరిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.4,04,695 చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న భీమిలి నియోజకవర్గానికి చెందిన ఆరుగురి కుటుంబ సభ్యులకు ఈ సాయాన్ని పంపిణీ చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన ఎర్ర సూర్యనారాయణ భార్య సత్యవతికి రూ.83,272, బంక దివ్యాన్షకు రూ.82,272, వడ్డి శ్రీనుకు రూ.73,886, బుగత నారాయణరావుకు రూ.65 వేలు, వానుపల్లి అభినయ్‌కు రూ.60 వేలు, మీసాలగగన్ దీప్ నాయుడుకు రూ.40,400 చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు కింద ప్రభుత్వం అందుకుంటుందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్‌కుమార్, మీసాల సత్యనారాయణ, అప్పలరాజు, అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో నైపుణ్యాభివృద్ధి

» పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

బీచ్ రోడ్డు, మే 6, (ఆంధ్రజ్యోతి) : క్రీడలను శారీరక దృఢత్వం, వ్యాయామానికి సంబంధించిన అంశంగా కాకుండా నైపుణ్య అభివృద్ధికి దోహదపడే సాధనంగా చూడాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చి పేర్కొన్నారు. గురువారం బీచ్ రోడ్డు వద్ద పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వ్యక్తుల్లో నైపుణ్యాలను మెరుగుపరుస్తాయన్నారు. క్రీడాకారులు అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతి సాధ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు సంకల్పంతో ముందుకు దూసుకుపోవాలన్నారు. అనంతరం ఈ యాత్రను ఆర్కే బీచ్ కాళికామాత దేవాలయం నుంచి వైఎంసీఏ కూడలి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అధ్యక్షులు డా.శీతల్ మదన్, పలువురు దివ్యాంగ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటక ప్రదర్శనలు



దోసే చ వహ్ని నాటికలో సన్నివేశం

మద్దిలపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురం కాలనీలోనికళాభారతి ఆడిటోరియంలో విశాఖమ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నాటక ప్రదర్శనలు అలరించాయి. మహిళ చైతన్యవంతురాలై తన తలరాత తానే రాసుకోవాలనే కథతో 'దోసే చ వహ్ని' నాటకం సందేశాత్మకంగా సాగింది. మధ్యతరగతి కుటుంబాలలో కోడలుగా వెళ్లిన స్త్రీకి పరిస్థితులు అనుకూలించనప్పుడు తనకు తాను ఏ విధంగా మలుచుకోవాలనే విషయాలను అద్భుత నటనతో కళాకారులు వివరించారు. ఆధునిక భావాలు పుణికిపుచ్చుకుంటున్న మహిళలు అదే జీవన విధానంగా భావించి నేడు తల్లిదండ్రులు, భర్తను ఎదిరించి తమ జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటారనే సందేశంతో రెండో నాటకం 'కెరటాలు' ప్రదర్శించారు. రాజాం కళాక్రియేషన్స్‌లో ప్రదర్శించిన రెండు నాటకాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు ఎంఎస్ఎన్ రాజు రాంబాబు, పైడా కృష్ణప్రసాద్, నరసింగరావు,నాంచారయ్య,జ్యోతి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం



ఆరిలోవ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో గల జోడుగుళ్లపాలెంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడికి సుమారు 70 ఏళ్లు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచినట్టు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

దయనీయంగా 'విమ్స్' వైద్యుల పరిస్థితి

» అంతా కాంట్రాక్ట్ ప్రాతిపదిక నియమకాలే..
» ఏళ్లు గడిచినా పెరగని వేతనాలు
» ఇతర ఆస్పత్రుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి వైద్యులకు ఇక్కడి కంటే రెట్టింపు వేతనాలు
» నియామకాలకు నోటిఫికేషన్ ఇచ్చినా ఎవరూ ముందుకు రాని పరిస్థితి
» పని భారం పెరుగుతుండడంతో ఉన్న వైద్యులపై ఒత్తిడి



ఆరిలోవ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) తరహాలో రోగులకు వైద్యసేవలు అందించేందుకు విశాఖపట్నంలో ఏర్పాటైనవిశాఖ మెడికల్ అండ్ సైన్సెస్ (విమ్స్)లో వైద్యుల పరిస్థితి దయనీయంగా మారింది. 2005లో అప్పటి ముఖ్యమంత్రి , దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దీన్ని 'విమ్స్'కు అంకురార్పణ చేశారు. 2011లో భవన నిర్మాణాలు పూర్తయినా సేవలకు మాత్రం నోచుకోలేదు. 2014 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విమ్స్‌ను ప్రారంభించారు.

అప్పట్లో డెప్యూటేషన్ పద్ధతి వైద్యులను నియమించి రోగులకు వైద్యసేవలు అందించడానిక శ్రీకారం చుట్టారు. 2018లో రెగ్యులర్ వైద్యుల పోస్టుల నియమకానికి నోటిఫికేషన్ ఇచ్చారు. అనంతరం 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని పక్కన పెట్టింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాడర్‌లో వైద్యులను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించారు. నెలకు రూ. 92 వేల జీతంతో మూడేళ్ల కాంట్రాక్టుతో 2022లో నియామకం చేపట్టారు. అయితే వైద్యులను నియమించి మూడేళ్లు గడచినా, వీరికి జీతాలు పెంచక పోగా.. రెన్యువల్ కూడా చేయలేదు, దీంతో డాక్టర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. జీతాలు పెరగక పోవడంతో చాలా మంది వైద్యులు ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోయారు. అనస్థీషియాలోలో 14 మంది వైద్యులకు నలుగురే ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ ఎలాంటి సేవలు అందుతున్నాయో ఇట్టే అర్థమైపోతుంది. దీంతో వైద్యులు సర్జరీలను సరిగా చేయలేక పోతున్నారు. ఎమర్జెన్సీ రోగులను కేజీహెచ్‌కు పంపించవలసిన పరిస్థితి దాపురిస్తోంది. దీంతో రోగుల అంతా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెగ్యులర్ పోస్టునకు అనుభవంతో పాటు పదోన్నతులు కూడా ఉంటాయి. కానీ ఇక్కడ అటువంటిది లేదు. ఈ వైద్యశాలను నిమ్స్ తరహా పీజీ ఇనిస్టిట్యూట్‌గా మారిస్తే గాని టీచింగ్ అనుభవం రాదు.

కానీ కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడంతో వైద్యులు ఇక్కడ ఉద్యోగాలు చేరేందుకు ముందుకు రావడం లేదు. ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 65 డాక్టర్స్ పోస్టులకు 45 మంది ఉండడంతో డాక్టర్స్‌పై పని ఒత్తిడి పెరుగుతోంది. పలాసలో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇదే క్యాడర్‌లో ఉన్న వైద్యులు 1,60,000 జీతం అందుకుంటున్నారు. దీనిపై ఉన్నతాదికారులకు ఎన్ని విజ్ఞాపనలు చేసినా ఫలితం మాత్రం శూన్యమని ఇక్కడ కాంటాక్టు ప్రాదిపదికన పని చేస్తున్న వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోస్టులను క్ర మబద్ధీకరించాలని, జీతాలు పెంచాలని కోరుతున్నారు.

పుట్టపర్తి గ్లోబల్ మహిళా సదస్సులో నగర మహిళకు సన్మానం



భూపతిరాజు అమ్మాజీని సత్కరిస్తున్న దృశ్యం

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో జరుగుతున్న అంతర్జాతీయ మహిళా సదస్సులో విశాఖపట్నంకు చెందిన శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ మహిళా ఇన్‌చార్జి భూపతిరాజు అమ్మాజీకి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగరంలోని సత్యసాయి సంస్థలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాయి. నిరంతర సమాజ సేవలో భగవాన్ సత్యసాయి ఆదర్శాలను ఆచరణలో పెట్టడంలో చురుగ్గా వ్యవహరించిన సమన్వయకర్తలను సన్మానించారు. అందులో నగరానికి చెందిన అమ్మాజీ ఉండడం ఆనందకరమని పేర్కొన్నారు.

ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించవద్దు

» స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బసవరాజ్ బొమ్మైకు 'ఇంటక్' వినతి



బసవరాజ్ బొమ్మైకు వినతిపత్రం అందజేస్తున్న స్టీల్‌ప్లాంటు ఇంటక్ కార్మిక నాయకుడు పీవీ నగేష్

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని, ఇప్పటికే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ లేబర్, టెక్స్‌టైల్స్ స్కిల్ డెవలప్‌మెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బసవరాజ్ బొమ్మైకు ఉక్కు ఇంటక్ కార్మిక నేత పీవీ నగేష్ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి సమస్యలను తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను విధుల నుంచి తప్పించడం వల్ల కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, చాలీచాలనీ జీతాలతో జీవనం సాగిస్తున్న కార్మికుల పొట్టకొట్టొదని విన్నవించారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

ఏపీ పీజీ ఈసెట్ పరీక్షలు ప్రారంభం



పరీక్ష సెడ్ కోడ్‌ను ఎంపిక చేస్తున్న ఏయూ వీసీ జీపీ రాజశేఖర్

సిరిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఎంటెక్, ఎం.ఫార్మాసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీ ఈసెట్-2025 ప్రవేశ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఏయూ నిర్వహిస్తున్న ఈ ప్రవేశ పరీక్ష సెట్ కోడ్‌ను ఏయూ వీసీ జీపీ రాజశేఖర్ విడుదల చేశారు. ఉదయం సెషన్‌లో నిర్వహించిన పరీక్షలకు 92 శాతం మంది విద్యార్థులు హాజరు కాగా, మధ్యాహ్నం సెషన్‌లో నిర్వహించిన పరీక్షలకు 82 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నిర్వహించిన సెట్ నెంబర్ ఎంపిక ప్రక్రియలో రెక్టార్ ఎన్.కిషోర్‌బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శశిభూషణరావు, సెట్ కన్వీనర్ పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. శని, ఆదివారాల్లో కూడా ఈ పరీక్షలు జరుగుతాయని కన్వీనర్ తెలిపారు.

మానసిక పరిస్థితి మెరుగుకు యోగా



విశాఖపట్నం ఆర్టీసీ డిపో ఆవరణలో యోగా సాధన చేస్తున్న ఉద్యోగులు

ద్వారకాబస్‌స్టేషన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖపట్నం డిపోలో శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు యోగా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21న రామకృష్ణాబీచ్ వేదికగా విశాఖలో జరగనున్న యోగాలో పాల్గొనేందుకు ముందుగా ఇక్కడ సాధన తరగతులు నిర్వహించారు. విశాఖపట్నం డిపో మేనేజర్ గంగాధర్ వీటిని ప్రారంభించారు.ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 21న ఆర్కే బీచ్‌లో లక్షలాదిమందితో యోగా జరగనుందని అన్నారు. యోగాంధ్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, అందువల్ల దీన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యోగా వల్ల శారీరక, మానసిక రుగ్మతలకు సాంత్వన కలుగుతుందని, ఏకాగ్రత అలవడుతుందన్నారు. విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఐవీవీసీ దుర్గా ప్రసాద్, ట్రాఫిక్, గ్యారేజీ, అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో ఖైదీల ఆసనాలు..

ఆరిలోవ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఖైదీల మానసిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు యోగా ఎంతగానో ఉపకరిస్తుందని కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ మహేష్ బాబు అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం జైలులోని ఓపెన్ ఆడిటోరియంలో ఖైదీలతో గంట సేపు యోగాసనాలు వేయించారు. యోగా మానసిక ప్రశాంతత అందించి మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని, ఈ నెల 21తో యోగా సాధన ముగుస్తుందని సూపరింటెండెంట్ మహేష్‌బాబు తెలిపారు. జైలు అధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'రోజూ యోగా చేద్దాం..మంచి ఆరోగ్యాన్ని పొందుదామ'ని ఖైదీలు నినదించారు. అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.



కేంద్ర కారాగారంలో యోగా సాధన చేస్తున్న ఖైదీలు

8న ఆరిలోవలో జానపద కళాసంబరాలు

ఆరిలోవ, జూన్6(ఆంధ్రజ్యోతి) ఆరిలోవలో గల నవచైతన్య కళా సంస్థ 22వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జానపద కళా సంబరాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి సరగడ చిన్నరెడ్డి తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ జానపద కళా సంబరాలను అదివారం ఉదయం 10 గంటల నుంచి ఆరిలోవ శివాజీనగర్-2లోని ముత్యమాంబ గుడి ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోర్టు స్టేడియంలో యోగాంధ్ర వేడుకలు రేపు

అక్కయ్యపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న పోర్టు స్టేడియంలో వెయ్యిమందితో యోగాంధ్ర -2025 వేడుకలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ రోజు ఉదయం 6-30 గంటల నుంచి యోగా సంఘ సభ్యులు, యూసీడీ సభ్యులు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్లు వెయ్యిమంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై యోగాసనాలు వేస్తారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు చేపట్టాల్సిన చర్యలను తెలుపుతూ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. యోగాసనాలు వేసే స్థలంలో సాధకులకు శిక్షకులు కనిపించేలా వేదిక వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అందరూ స్వచ్ఛందంగా కదిలి వచ్చేలా అధికారులు బాధ్యత తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి యోగాంధ్ర వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.

కుటుంబ సభ్యులకు మానసిక రోగి అప్పగింత



కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న శ్రద్ధా ప్రతినిధులు

అక్కయ్యపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని జీవీఎంసీ ఏయూటీడీ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న మానసిక రోగి రాంబిహారి (35)ని అతడి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగఢ వాసు తెలిపారు. బిహార్‌లోని దర్భంగ జిల్లా సిసవునా గ్రామానికి చెందిన రాంబిహారి మూడేళ్ల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇల్లు వదిలి లూధియానా వెళ్లిపోయాడు. అక్కడ బిచ్చగాళ్లతో స్నేహం చేయడంతో నల్లమందుకు అలవాటుపడి మానసిక ఆరోగ్యం దెబ్బతింది. ఎక్కడెక్కడో తిరిగి విశాఖపట్నం వచ్చేశాడు. గతేడాది రైల్వే స్టేషన్‌లో తిరుగుతున్న సమయంలో ఏయూటీడీ సిబ్బంది పరిశీలనలో పట్టుబడ్డాడు. ఆయనను జీవీఎంసీ షెల్టర్‌కు తరలించి శ్రద్ధా వారు ఇచ్చిన మందులు వాడడంతో తొందరగానే కోలుకున్నాడు. విశాఖ నుంచి నేరుగా తీసుకెళ్లి తన గ్రామంలో తల్లి కౌశల్య ముఖియాకి, సోదరుడు రాజ్‌కుమార్ ముఖియాకు క్షేమంగా అప్పగించినట్లు చెప్పారు.

లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణపై అవగాహన



ప్రమాద నివారణ పద్ధతులపై వీధి నాటకం ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ దినోత్సవం సందర్భంగా వాల్తేరు రైల్వే ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వారం రోజులు జరిగే ఈ కార్యక్రమాలలో లెవెల్ క్రాసింగ్‌ల వద్ద సురక్షితమైన పద్ధతులు పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 'ప్రజలకు మంచి చేసే నిర్ణయాలు, ప్రతిసారీ సురక్షితమైన నిర్ణయాలు' అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం డివిజన్ ప్రధాన కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు చేపట్టిన ర్యాలీని వాల్తేరు రైల్వే అదనపు రైల్వే మేనేజర్లు మనోజ్‌కుమార్ సాహు, శాంతారామ్, సీనియర్ సేఫ్టీ ఆఫీసర్ ఎం.కె.సాహు ప్రారంభించారు. అంతకుముందు డీఆర్‌ఎం కార్యాలయం వద్ద సివిల్ డిఫెన్స్ వలంటీర్లు ప్రదర్శించిన లెవెల్ క్రాసింగ్‌ల వద్ద జరిగే సాధారణ ప్రమాదాలు, పాటించాల్సిన సురక్షిత పద్ధతులు తెలిపే వీధి నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అదనపు రైల్వే మేనేజర్లు మాట్లాడుతూ లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రజలు భద్రత ప్రమాణాలు, రైల్వే నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని పేర్కొన్నారు. వాల్తేరు డివిజన్ పరిధిలోని అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్లు, రైల్వే ట్రాక్‌ల సమీపంలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పీ వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ కె.వై.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భద్రతా కోర్సుల విద్యార్థుల స్నాతకోత్సవం



ధ్రువపత్రాలు పొందిన విద్యార్థులతో డా.కె.వి.రమణ, అతిథులు

కంచరపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలలో భద్రతా కోర్సు (2023-24 బ్యాచ్) విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, స్టీల్ జనరల్ మేనేజర్ (శిక్షణ) టీకేఎస్ఆర్.ఠాగూర్ చేతుల మీదుగా ధ్రువపత్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత కోర్సుల ప్రాధాన్యతను వివరించారు. అభ్యర్థులు తమ ప్రావీణ్యంతో పాటు తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా మెసులుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.బీవీ.లక్ష్మణరావు,ఎ.వరహాలు, వి.శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై నేడు అవగాహన సదస్సు

అక్కయ్యపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ దిశగా విద్యార్థులకు కావాల్సిన 4-సి నైపుణ్యాలు, నేటి టెక్నాలజీ యుగంలో చదువులు, మాదక ద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిపై అవగాహన తదితర విషయాలపై శనివారం ఉదయం 10 గంటలకు అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న జాతీయ జీఎస్టీ కస్టమ్స్ నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బాల వికాస్ ఫౌండేషన్ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. విద్యార్థుల జీవితాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ ఎంతటి ప్రమాదకరమో సీనియర్ ఐఆర్ఎస్ అధికారి, నాసిన్ అకాడమీ డైరెక్టర్ ఈదర రవికిరణ్ ముఖ్య వక్తగా ఉపన్యసిస్తారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐటీఐలో 136 మందికి సీట్ల కేటాయింపు



కౌన్సెలింగ్‌లో ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

కంచరపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో జరుగుతున్న ప్రవేశాల కౌన్సెలింగ్‌లో భాగంగా శుక్రవారం 136 సీట్లు భర్తీచేసినట్టు ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. 480వ ర్యాంకు నుంచి 1041వ ర్యాంకు వరకు అభ్యర్థులను పిలవగా వీరిలో 240 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారన్నారు. ప్రతిభ ప్రాతిపదికన వీరిలో 136 మందికి వివిధ ఐటీఐ ట్రేడుల్లో సీట్లు కేటాయించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. శనివారం 1041వ ర్యాంకు నుంచి 1663వ ర్యాంకు వరకు అభ్యర్థులకు కౌన్సెలింగ్ జరుగుతుంది. అభ్యర్థులు అన్ని ఒరిజనల్స్, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని శ్రీకాంత్ సూచించారు.

'పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ యత్నాలు దుర్మార్గం'



నిరసన శిబిరంలో నినదిస్తున్న నాయకులు

అక్కయ్యపాలెం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పోర్టు ఆసుపత్రి టెండర్‌కు ఎవరూ రాకపోయినా వాయిదాలు వేస్తూ కొత్త టెండర్ ఆహ్వానిస్తూ, ఎలాగైనా ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నించడం దుర్మార్గమని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మండిపడ్డారు. పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం శుక్రవారానికి 249 రోజులు పూర్తయింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రైవేటీకరణ వ్యవహారంపై కూటమి ప్రభుత్వంతో పాటు టీడీపీ, జనసేన పార్టీలు స్పందించాలన్నారు. ఆసుపత్రి ప్రైవేటీకరణ అనైతికమని, ఆసుపత్రి అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించాలనుకోవడం సరైనది కాదన్నారు. నిరసన కార్యక్రమంలో నాయకులు జె.సత్యనారాయణ, సీహెచ్ త్రినాథరావు, ఈశ్వరరావు, రాఘవులు పాల్గొన్నారు.

ఖజానా శాఖలో 34 మంది బదిలీ

» నిబంధనలకు విరుద్ధంగా చేశారంటూ ఆరోపణలు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఖజానా శాఖ పరిధిలో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా శుక్రవారం బదిలీలు చేపట్టారు. అన్ని కేడర్లు కలిపి 34 మందిని బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేశారని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఒకేచోట ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన వారిని బదిలీ చేయాలి. కానీ విశాఖలో ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన ఉద్యోగులు పలువురిని బదిలీల నుంచి తప్పించారని చెబుతున్నారు. అదేవిధంగా ఆప్షన్లకు భిన్నంగా వేరొకచోటకు బదిలీ చేశారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘం బేరర్ల పేరుతో కొందరు బదిలీ నుంచి మినహాయింపు పొందారని, దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదుచేస్తామని తెలిపారు. బదిలీల్లో జిల్లా అధికారులను కాదని రాష్ట్రస్థాయిలో కొందరు జోక్యం చేసుకోవడంతో గందరగోళం ఏర్పడిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఖజానా కార్యాలయంలో బదిలీలకు ఇప్పటికే 12మందితో వేసిన కమిటీ ఆమోదం తెలిపింది. అయితే దానికి ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా మార్పులు చేశారు. శుక్రవారం బదిలీల సమయంలో 12మంది కమిటీలో కేవలం ముగ్గురే హాజరుకావడంపై ఉద్యోగుల్లో అనుమానం వ్యక్తమైంది. బదిలీలకు సంబంధించి ఉన్నతాధికారి ఒత్తిడి తట్టుకోలేక జిల్లా ఖజానా అధికారి వై.సుధాకర్ సెలవుపై వెళ్లిపోయారు.

మామిడి వ్యాపారానికి కేంద్రంగా ఆనందపురం



ఆనందపురం జంక్షన్‌లో క్రేట్లలో విక్రయిస్తున్న వివిధ రకాల మామిడి పండ్లు

ఆనందపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పూలకే కాదు.. మామిడి పండ్లకు కూడా ఆనందపురం మార్కెట్ కేంద్రంగా మారింది. ఒకవైపు వివిధ రకాల పూలు, మరోవైపు మామిడి పండ్ల అమ్మకాలతో ఈ జంక్షన్ కిటకిటలాడు తోంది. నియోజకవర్గంలోని మూడు మండలాలతో పాటు విజయనగరం లోని పలు ప్రాంతాల నుంచి రైతులు టన్నుల కొద్దీ మామిడి పండ్లు విక్రయానికి తీసుకువస్తున్నారు. ఈఏడాది విదేశాలకు మామిడి ఎగుమతులు ఎక్కువగా లేకపోవడంతో తోటల నుంచి నేరుగా ఆనందపురం జంక్షన్‌కు తీసుకువస్తున్నారు. పువ్వుల కొనుగోలుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వ్యాపారులు ఇక్కడికి రావడంతో మామిడి పండ్లకు గిరాకీ పెరిగింది. అర్ధరాత్రి 2 గంటల నుంచి పండ్ల లోడుతో వాహనాలు మార్కెట్‌కు చేరుకుంటున్నాయి. రోజుకి రెండు నుంచి మూడు లారీల వరకూ సరకులు అమ్ముడవుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. రకాన్ని బట్టి ఒక్కొక్క క్రేటు ధర రూ. 600 నుంచి రూ. 700 వరకూ విక్రయిస్తున్నారు. ఒక క్రేటులో సుమారు 60 నుంచి 70 పండ్లు ఉంటాయి.

రోడ్డు మధ్య యూజీడీ పనులు.. రాకపోకలకు ఇక్కట్లు



నక్కవానిపాలెం 60 అడుగుల కూడలిలో యూజీడీ పైపులైను వేసేందుకు తవ్విన దృశ్యం

సీతమ్మధార, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఎక్కువమంది తిరుగాడే రహదారిపై చేపట్టిన పనులు త్వరత్వరగా పూర్తిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రేటర్ విశాఖ 24వ వార్డు నక్కవానిపాలెంలో యూజీడీ పైపులైను పనులు చేపట్టారు. ఈ క్రమంలో నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డు కూడలిలో ఐదు రహదారులకు వెళ్లే మార్గంలో 400 ఎంఎం యూజీడీ పైపులైన్ల పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి తవ్వడంతో పాటు అటుగా రాకపోకలు సాగించడానికి వీలులేకుండా పోయింది. చిన్న తోవ ఉండటంతో ప్రమాదకరంగానే ఆ రహదారిలో ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మట్టికుప్పలపైనే పాదచారులు నడవాల్సిన పరిస్థితి నెలకొంది. యూజీడీ పనులు చేపట్టడంతో సమీపంలోని మ్యాన్ హోల్ నుంచి బురద నీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది.

ఘనంగా శివ పార్వతుల కల్యాణం



మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జగదాంబ జంక్షన్ లేపాక్షి సెంటర్‌లో ఉన్న విశ్వేశ్వర స్వామి బాల త్రిపురసుందరి అమ్మ వారి ఆలయ ఆవరణలో ఏకాదశి పురస్కరించుకుని శివ పార్వతుల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి, సాయంత్రం కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. అలాగే ఇసుక కొండ సత్యనారాయణస్వామి ఆలయంలో స్వామివారి తిరు కల్యాణ మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం స్వామి కల్యాణ మహోత్సవం, 9న రథోత్సవం, 11న జేష్ఠ పౌర్ణమి వేడుకలు, 12న పుష్ప యాగం జరగనున్నట్టు ఆలయ ఈవో టి. రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

38వ వార్డులోని సమస్యలపై వినతి

మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 38వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ హరేంధిర ప్రసాద్‌ను కోరారు. శుక్రవారం ఆమె ఇన్‌చార్జి కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో నాలుగేళ్ల క్రితం వేసిన అండర్ గ్రౌండ్ ఐరెన్ వాటర్ పైపులు లీకవుతున్నాయని, ఈ విషయమై ఏఈ, డీఈలకు ఫిర్యాదు చేసినా..పట్టించుకోవడం లేదని తెలిపారు. అలాగే బుక్కా వీధిలో ఉన్న ఖాళీ స్థలంలో సామాజిక భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసినా.. ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి లేదన్నారు.

అల్లిపురం : జీవీఎంసీ 32 వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ఇన్‌చార్జి కమిషనర్ హరేంధిరప్రసాద్‌కు కార్పొరేటర్ కందుల నాగరాజు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలువతోటలో కల్యాణ మండపం పనులు పూర్తి చేయాలని, నేరెళ్ల కోనేరు వద్ద పిల్లల పార్కు ఏర్పాటు చేయాలని, వార్డులో డ్రైనేజీలను మరమ్మతు చేయాలని విన్నవించారు.

సీపీఐ నేత చంద్ర రాజేశ్వరరావుకు నివాళి



రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

అల్లిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : అల్లిపురంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు చంద్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే రెహమాన్ మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శిగా 28 ఏళ్లు పని చేసి బడుగు, బలహీన వర్గాల తరఫున ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు ఎంఏ బేగం, సీహెచ్ కాసుబాబు, జి. రాంబాబు, యు. నాగరాజు, అప్పన్న, అన్వేషి, సందీప్ పాల్గొన్నారు.

విశాఖ రైల్వే జోన్‌కు జీఎం నియామకంపై హర్షం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజేయస్వామి

మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌ను నియమించిన కేంద్ర ప్రభుత్వానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు. శుక్ర వారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల రైల్వే జోన్ అని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారని చెప్పారు.

డాబాగార్డెన్స్ : విశాఖపట్నం కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సందీప్ మాథుర్‌ను జనరల్ మేనేజర్‌గా నియమిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజుగౌడ్ యాత హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. రైల్వే జోన్‌కు జీఎం నియమించడానికి కృషి చేసిన ఎంపీ శ్రీభరత్, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు సమితి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

జ్ఞానాపురం : కేంద్ర ప్రభుత్వం విశాఖలో రైల్వే జోన్ కార్యకలాపాలను ఎప్పటి నుంచి ప్రారంభిస్తుందో కచ్చితమైన తేదీని ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం. పైడిరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే జోన్‌కి జీఎంను నియమించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

చంద్రబాబు చొరవతో ఉత్తరాంధ్రకు మహర్దశ



మాట్లాడుతున్న గండి బాబ్జి

మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో ఉత్తరాంధ్రకు మహర్దశ పట్టిందని రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌ను నియమించడం శుభపరిణామమన్నారు. రైల్వే జోన్ రావడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు, స్థానిక అవసరాలకు తగ్గట్టుగా రైళ్లను తెప్పించుకోవచ్చునని, వ్యవసాయ, మత్స్య ఉత్పత్తుల రవాణాకు అవకాశాలు ఉంటాయని చెప్పారు. అలాగే నగరానికి ఐటీ కంపెనీలు రానుండడంతో త్వరలో మెట్రో వ్యవస్థ కూడా వస్తుందన్నారు. రాంబిల్లి, కొత్తవలస ప్రాంతాలను కలుపుతూ రింగు రోడ్డు వేయనున్నట్టు తెలిపారు.

మూడో విడత చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి మూడవ విడత సమర్పించనున్న చందనం అరగదీత శుక్రవారం నుంచి ప్రారంభించారు. తొలుత ఆలయ బాంఢాగారంలో గంగధార నీటిలో నానబెట్టి ఉంచిన గంధపు ముక్కలను బయటకు తీశారు. వాటిని అంతరాలయంలో ఉంచి పూజలు చేశారు. తరువాత ఆలయ నాల్గవ తరగతి సిబ్బంది పన్నెండు ప్రత్యేక శిలలపై చందనం అరగదీతను ప్రారంభించారు. మొదటి రోజు 34 కిలోల చందనం అరగతీయగా ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి, బాంఢాగారంలో భద్రపరిచారు.

అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలను శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన,పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం కల్యాణ క్రతువు జరిపారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

డాబాగార్డెన్స్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాల్లో జరిగిన వేసవి శిక్షణ తరగతులకు వచ్చిన విద్యార్థులు స్కూల్ సెలవు రోజుల్లోనూ రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజు సూచించారు. శుక్రవారం డాబాగార్డెన్స్ సూర్యాబాగ్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర గ్రంథాలయ శాఖ నిర్వహణలో జిల్లా గ్రంథాలయ సంస్థ సూచనలతో జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో 40 రోజుల పాటు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించామని చెప్పారు. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆయన బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ నరసింహం, పీవీఎన్‌రాజు, ఎల్. రాజేంద్రవర్మ, తదితరులు పాల్గొన్నారు.

అల్లిపురం : అల్లిపురం శాఖా గ్రంథాలయంలో నెల రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పీవీఎన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజు, తదితరులు పాల్గొన్నారు



బాలికకు బహుమతి అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజు

లక్ష్యం దాటిన రిజిస్ట్రేషన్లు

(5వ పేజీ తరువాయి)

మే నెలలో రిజిస్ట్రేషన్ల శాఖ లక్ష్యాన్ని దాటి మరీ ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రభుత్వం విశాఖ జిల్లాలో తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కలిపి రూ.203.68 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యం ఇవ్వగా వారు 101 శాతంతో 205.09 కోట్లు సాధించారు.

స్లాట్ విధానంతో మేలు

ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానం అమలు చేయడం వల్ల కక్షిదారులు వారికి నచ్చిన సమయంలో వచ్చి వారి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని వెళుతున్నారు. ఉదయాన్నే వచ్చి సాయంత్రం వరకూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉండాల్సిన అవసరం లేకుండా పోయింది. అనుకోకుండా ఏదైనా సాంకేతిక సమస్య ఉత్పన్నమైతే అందరినీ పంపించేసి, సాయంత్రం ఐదు గంటల తరువాత రమ్మని చెప్పి, అప్పుడు వ్యవహారాలు పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం అన్ని కార్యాలయాల్లోను స్లాట్ విధానంలోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీనిపై అంతా సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

- జి.బాలకృష్ణ, డీఐజీ

రేషన్ బియ్యం పక్కదారి

(5వ పేజీ తరువాయి)

రైస్ మిల్లులో పౌర సరఫరాల గోదాముల నుంచి వెళ్లినవి 30.75 టన్నులు, ప్లాస్టిక్ బ్యాగులలో ఉన్నవి 0.918 టన్నులు స్వాధీనం చేసుకున్నారు. కాగా పౌర సరఫరాల గోదాముల నుంచి వెళ్లిన 106.7 టన్నుల బియ్యానికి సంబంధించిన ఖాళీ సంచులను గుర్తించారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన రెండు మిల్లులపై 7-ఎ క్రిమినల్ కేసు నమోదుచేశామని భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తెలిపారు. అక్రమ నిల్వలను ఆనందపురం పౌర సరఫరాల గోదాముకు తరలించిన తరువాత మిల్లులను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఆనందపురం తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. దాడుల సందర్భంగా ఒక వ్యాన్‌ను, ఆటోను సీజ్ చేశారు.

అనకాపల్లి, విజయనగరం నుంచి రేషన్‌బియ్యం

అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌర సరఫరాల గోదాముల నుంచి రేషన్ డిపోలకు వెళ్లాల్సిన బియ్యాన్ని రైస్‌మిల్లులకు తరలించినట్టు ఆర్డీవో, ఇతర అధికారులు గుర్తించారు. బియ్యం సంచులపై ఉన్న లేబుల్ ఆధారంగా అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌరసరఫరాల గోదాముల నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఇంకా డిపోల్లో కార్డుదారులకు డీలర్లు కిలోకు ఇంత అని లెక్కగట్టి డబ్బులిస్తుంటారు. అలా సేకరించిన బియ్యాన్ని బస్తాలకు ఉండే సీల్ విప్పకుండా చిరు వ్యాపారులకు విక్రయిస్తే...వారు రైస్‌మిల్లులకు అమ్ముతున్నట్టు గుర్తించారు. ఈ సమాచారాన్ని అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌరసరఫరాలకు తెలియజేయాలని అధికారులు నిర్ణయించారు. లేబుళ్ల ద్వారా ఏఏ డిపోలకు చెందిన సరుకో నిర్ధారణ చేసుకున్న తరువాత వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల అధికారులకు సూచించనున్నారు. గోదాముల నుంచి రైస్ మిల్లులకు సరుకు రవాణాలో కీలకపాత్ర పోషించే వ్యాన్ డ్రైవర్లపై కేసులు నమోదుచేయాలని ఆయా జిల్లాల అధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఇక్కడ అధికారులు నిర్ణయించారు.

తీరుమారని మిల్లర్లు

పెద్దిపాలెంలో మూడు రైస్ మిల్లులు ఉన్నాయి. ఈ మిల్లులపై ఎప్పటికప్పుడు అధికారులు దాడులు చేసి రేషన్ బియ్యం పట్టుకుని కేసులు నమోదుచేస్తున్నారు. కొన్ని కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అయినా మిల్లుల యజమానుల తీరులో మార్పులేదు. పౌర సరఫరాల శాఖ చట్టంలో సవరణల మేరకు రైస్ మిల్లు సీజ్ చేసిన తరువాత బ్యాంకు గ్యారంటీ చెల్లిస్తే వెంటనే తెరుచుకునే వీలుంది.

దీనిని ఆసరాగా చేసుకుని మిల్లుల యజమానులు అక్రమ వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలావుండగా అధికారులు దాడి చేస్తారన్న విషయం తెలుసుకున్న మిల్లర్లు అప్రమత్తమై రెండు, మూడు లారీల్లో బియ్యం మరో ప్రాంతానికి తరలించినట్టు చెబుతున్నారు.

20న తపాలా అదాలత్

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20న ఎంవీపీ కాలనీ పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో తపాలా అదాలత్ నిర్వహించనున్నట్టు విశాఖపట్నం రీజియన్ అసిస్టెంట్ డైరక్టర్ కేవీడీ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సమస్యలు, ఫిర్యాదులు పరిష్కారానికి ఈ అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్ట బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని తపాలా వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 16 లోగా తమ సమస్యలను '118వ తపాలా అదాలత్, కేవీడీ సాగర్, అసిస్టెంట్ డైరక్టర్, పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్నం 530 017' చిరునామాకు పంపించాలని తెలిపారు. గడువు దాటిన తర్వాత వచ్చిన ఫిర్యాదులు/ వినతులు స్వీకరించడం సాధ్యం కాదని తెలిపారు.

18వ వార్డు సమస్యలపై కలెక్టర్‌కు
కార్పొరేటర్ వినతి పత్రం


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ గొలగాని మంగవేణి

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ హరింధర్ ప్రసాద్‌కు 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలారావు శుక్రవారం వినతి పత్రం అందించారు. వార్డు పరిధిలోని అప్పుఘర్ వద్ద సముద్రతీరం సమీపంలో ఉన్న శ్మశానవాటికలో పచ్చదనం అభివృద్ధి చేయాలని, అలాగే వాటి సంరక్షణకు ఇద్దరు గార్డెనింగ్ సిబ్బందిని నియమించాలని కోరారు. శ్మశాన వాటికలో అభివృద్ధి, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల భవన నిర్మాణ వ్యర్థాలను గుట్టలుగా పోసేస్తున్నారని, దీన్ని అభివృద్ధి చేయడం ద్వారా అందంగా తయారు చేయాలని కోరారు.

ఏపీ ఎస్సీపీసీఆర్ నోటిఫికేషన్‌లో
విద్యార్హతలు సడలించాలి

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షులు, సభ్యుల ఎంపికకు ఆహ్వానించిన దరఖాస్తులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత ఉందని, దీనిని సడలించి, గత నోటిఫికేషన్ మాదిరి విద్యార్హతలతో నూతనంగా దరఖాస్తులు ఆహ్వానించాలని చైల్డ్ రైట్ అవేర్నెస్ ఫోరం ప్రభుత్వాన్ని కోరినట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఫోరం న్యాయ సలహాదారు ప్రవీణాత్రినాధ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో విద్యార్హతల కన్నా, పదేళ్ల పిల్లలతో చేసిన సేవా కార్యక్రమాలను పరిశీలించి, తొలుత వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్న విషయమై వివిధ కోర్టుల తీర్పులను పరిశీలించాలని కోరారు.

సినిమా గైడ్

- **హౌస్‌ఫుల్-3** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **గది** : రమాదేవి
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 20, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 32, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 40, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 17, క్యారెట్ 36 దొండకాయలు 28, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 84, అల్లం (పాతది)52, బరబాటి 36, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, బద్దచిక్కుడు 44,దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 140, కీర దోస 36, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 40, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	535
విజయనగరం	539
శ్రీకాకుళం	539

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	90
లైవ్ ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

నిరుపయోగంగా బస్ షెల్టర్

- అందుబాటులోకి తెస్తే.. ట్రాఫిక్ సమస్యకు చెక్
- వనరులు ఉన్నా వాడుకోని ఆర్టీసీ


మద్దిలపాలెంలో రూ.20 లక్షలతో నిర్మించి ఉపయోగంలోకి తేకుండా వదిలేసిన బస్సు షెల్టర్

మద్దిలపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మద్దిలపాలెంలో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్ నిరుపయోగంగా మారింది. ఈ బస్‌షెల్టర్ నిర్మాణం చేసి మూడేళ్లు గడిచినా ఇప్పటి వరకు అందుబాటులోకి తీసుకొని రాలేదు. మద్దిలపాలెం డిపో ఎదురుగా బస్టాప్‌లలో ప్రయాణికులు పెరగడంతో అక్కడకు కొద్దిగా ముందుకు ఎంపీ నిధులు సుమారు రూ.20 లక్షలతో అధునాతనంగా షెల్టర్ నిర్మించారు. ఇసుకతోట నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు మద్దిలపాలెం జంక్షన్ వద్ద రెండు రోడ్లులకు విడిపోతాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, జగదాంబ, వన్‌టౌన్‌కు వెళ్లే బస్సులు నేరుగా వెళ్తాయి. ఎన్ఏడీ వైపు వెళ్లే బస్సులు మలుపు తిరిగి జాతీయ రహదారి మీదుగా ప్రయాణిస్తాయి. జగదాంబ వైపు వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ముందుకు ఈ షెల్టర్‌ను నిర్మించారు. అయితే ఇక్కడ బస్సులు ఆపకపోవడంతో మూడేళ్లుగా బస్‌షెల్టర్ నిరుపయోగంగా మిగిలిపోయింది.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం..

నిరుపయోగంగా ఉన్న ఈ బస్‌షెల్టర్‌ను ఉపయోగంలోకి తీసుకొస్తే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ప్రస్తుతం సాయిరాం పార్లర్ వద్ద ఉన్న బస్టాప్‌ల వద్దే ఎన్ఏడీ, జగదాంబ వైపు వెళ్లే ప్రయాణికులు వేచి ఉంటున్నారు. రెండు వైపులా ప్రయాణించే ప్రయాణికులతో ఇక్కడ రద్దీగా ఉంటుంది. వీటికి తోడు ఆటోలు కూడా బస్టాప్‌లోనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. అంతేకాకుండా శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చే బస్సులు కూడా సాయిరాం పార్లర్ బస్టాప్ వద్దే ఆపడం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.

ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన షెల్టర్ వద్ద జగదాంబ వైపు వాహనాలకు స్టాప్ ఏర్పాటు చేస్తే సాయిరాం బస్టాప్ వద్ద వాహనాల లోడు తగ్గుతుంది. కేవలం ఎన్ఏడీ వైపు వాహనాలకు మాత్రమే ఇక్కడ స్టాప్ ఉంటే ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగదు. ఇదే ఉద్దేశంతో మూడేళ్ల కిందట ఇక్కడ షెల్టర్ నిర్మాణం చేశారు. కానీ ఆచరణలోకి మాత్రం తీసుకుని రాలేదు. పోలీస్ ఉన్నతాధికారులు ఆ దిశగా ఆలోచన చేస్తే షెల్టర్ ఉపయోగంలోకి రావడమే కాకుండా ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత


బాధిత కుటుంబాలకు చెక్‌లను అందజేస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సిరిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.4,04,695 చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న భీమిలి నియోజకవర్గానికి చెందిన ఆరుగురి కుటుంబ సభ్యులకు ఈ సాయాన్ని పంపిణీ చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన ఎర్ర సూర్యనారాయణ భార్య సత్యవతికి రూ.83,272, బంక దివ్యాన్షకు రూ.82,272, వడ్డి శ్రీనుకు రూ.73,886, బుగత నారాయణరావుకు రూ.65 వేలు, వాసుపల్లి అభినయ్‌కు రూ.60 వేలు, మీసాలగగన్ దీప్ నాయుడుకు రూ.40,400 చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు కింద ప్రభుత్వం అందుకుంటుందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్‌కుమార్, మీసాల సత్యనారాయణ, అప్పలరాజు, అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో నైపుణ్యాభివృద్ధి

- పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి


పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

బీచ్ రోడ్డు, మే 6, (ఆంధ్రజ్యోతి) : క్రీడలను శారీరక ధృఢత్వం, వ్యాయామానికి సంబంధించిన అంశంగా కాకుండా నైపుణ్య అభివృద్ధికి దోహదపడే సాధనంగా చూడాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చి పేర్కొన్నారు. గురువారం బీచ్ రోడ్డు వద్ద పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వ్యక్తుల్లో నైపుణ్యాలను మెరుగుపరుస్తాయన్నారు. క్రీడాకారులు అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతి సాధ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు సంకల్పంతో ముందుకు దూసుకుపోవాలన్నారు. అనంతరం ఈ యాత్రను ఆర్కే బీచ్ కాళికామాత దేవాలయం నుంచి వైఎంసీఏ కూడలి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అధ్యక్షులు డా.శీతల్ మదన్, పలువురు దివ్యాంగ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటక ప్రదర్శనలు


దోసే చ వహ్ని నాటికలో సన్నివేశం

మద్దిలపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురం కాలనీలోనికళాభారతి ఆడిటోరియంలో విశాఖమ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నాటక ప్రదర్శనలు అలరించాయి. మహిళ చైతన్యవంతురాలై తన తలరాత తానే రాసుకోవాలనే కథతో 'దోసే చ వహ్ని' నాటకం సందేశాత్మకంగా సాగింది. మధ్య తరగతి కుటుంబాలలో కోడలుగా వెళ్లిన స్త్రీకి పరిస్థితులు అనుకూలించనప్పుడు తనకు తాను ఏ విధంగా మలుచుకోవాలనే విషయాలను అద్భుత నటనతో కళాకారులు వివరించారు. ఆధునిక భావాలు పుణికిపుచ్చుకుంటున్న మహిళలు అదే జీవన విధానంగా భావించి నేడు తల్లిదండ్రులు, భర్తను ఎదిరించి తమ జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటారనే సందేశంతో రెండో నాటకం 'కెరటాలు' ప్రదర్శించారు. రాజాం కళాక్రియేషన్స్‌లో ప్రదర్శించిన రెండు నాటకాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు ఎంఎస్ఎన్ రాజు రాంబాబు, పైడా కృష్ణప్రసాద్, నరసింగరావు,నాంచారయ్య,జ్యోతి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం



ఆరిలోవ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో గల జోడుగుళ్లపాలెంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడికి సుమారు 70 ఏళ్లు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచినట్టు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

దయనీయంగా 'విమ్స్' వైద్యుల పరిస్థితి

- అంతా కాంట్రాక్ట్ ప్రాతిపదిక నియమకాలే..
- ఏళ్లు గడిచినా పెరగని వేతనాలు
- ఇతర ఆస్పత్రుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి వైద్యులకు ఇక్కడి కంటే రెట్టింపు వేతనాలు
- నియామకాలకు నోటిఫికేషన్ ఇచ్చినా ఎవరూ ముందుకు రాని పరిస్థితి
- పని భారం పెరుగుతుండడంతో ఉన్న వైద్యులపై ఒత్తిడి



ఆరిలోవ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) తరహాలో రోగులకు వైద్యసేవలు అందించేందుకు విశాఖపట్నంలో ఏర్పాటైనవిశాఖ మెడికల్ అండ్ సైన్సెస్ (విమ్స్)లో వైద్యుల పరిస్థితి దయనీయంగా మారింది. 2005లో అప్పటి ముఖ్యమంత్రి , దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దీన్ని 'విమ్స్'కు అంకురార్పణ చేశారు. 2011లో భవన నిర్మాణాలు పూర్తయినా సేవలకు మాత్రం నోచుకోలేదు. 2014 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విమ్స్‌ను ప్రారంభించారు.

అప్పట్లో డెప్యూటేషన్ పద్ధతి వైద్యులను నియమించి రోగులకు వైద్యసేవలు అందించడానిక శ్రీకారం చుట్టారు. 2018లో రెగ్యులర్ వైద్యుల పోస్టుల నియమకానికి నోటిఫికేషన్ ఇచ్చారు. అనంతరం 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని పక్కన పెట్టింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాడర్‌లో వైద్యులను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించారు. నెలకు రూ. 92 వేల జీతంతో మూడేళ్ల కాంట్రాక్టుతో 2022లో నియామకం చేపట్టారు. అయితే వైద్యులను నియమించి మూడేళ్లు గడచినా, వీరికి జీతాలు పెంచక పోగా.. రెన్యువల్ కూడా చేయలేదు, దీంతో డాక్టర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. జీతాలు పెరగక పోవడంతో చాలా మంది వైద్యులు ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోయారు. అనస్థీషియాలోలో 14 మంది వైద్యులకు నలుగురే ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ ఎలాంటి సేవలు అందుతున్నాయో ఇట్టే అర్థమైపోతుంది. దీంతో వైద్యులు సర్జరీలను సరిగా చేయలేక పోతున్నారు. ఎమర్జెన్సీ రోగులను కేజీహెచ్‌కు పంపించవలసిన పరిస్థితి దాపురిస్తోంది. దీంతో రోగుల అంతా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెగ్యులర్ పోస్టునకు అనుభవంతో పాటు పదోన్నతులు కూడా ఉంటాయి. కానీ ఇక్కడ అటువంటిది లేదు. ఈ వైద్యశాలను నిమ్స్ తరహా పీజీ ఇనిస్టిట్యూట్‌గా మారిస్తే గాని టీచింగ్ అనుభవం రాదు.

కానీ కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడంతో వైద్యులు ఇక్కడ ఉద్యోగాలు చేరేందుకు ముందుకు రావడం లేదు. ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 65 డాక్టర్స్ పోస్టులకు 45 మంది ఉండడంతో డాక్టర్స్‌పై పని ఒత్తిడి పెరుగుతోంది. పలాసలో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇదే క్యాడర్‌లో ఉన్న వైద్యులు 1,60,000 జీతం అందుకుంటున్నారు. దీనిపై ఉన్నతాదికారులకు ఎన్ని విజ్ఞాపనలు చేసినా ఫలితం మాత్రం శూన్యమని ఇక్కడ కాంటాక్టు ప్రాదిపదికన పని చేస్తున్న వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోస్టులను క్రమబద్ధీకరించాలని, జీతాలు పెంచాలని కోరుతున్నారు.

పుట్టపర్తి గ్లోబల్ మహిళా సదస్సులో
నగర మహిళకు సన్మానం


భూపతిరాజు అమ్మాజీని సత్కరిస్తున్న దృశ్యం

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో జరుగుతున్న అంతర్జాతీయ మహిళా సదస్సులో విశాఖపట్నంకు చెందిన శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ మహిళా ఇన్‌చార్జి భూపతిరాజు అమ్మాజీకి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగరంలోని సత్యసాయి సంస్థలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాయి. నిరంతర సమాజ సేవలో భగవాన్ సత్యసాయి ఆదర్శాలను ఆచరణలో పెట్టడంలో చురుగ్గా వ్యవహరించిన సమన్వయకర్తలను సన్మానించారు. అందులో నగరానికి చెందిన అమ్మాజీ ఉండడం ఆనందకరమని పేర్కొన్నారు.

ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించవద్దు

- స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బసవరాజ్ బొమ్మైకు 'ఇంటక్' వినతి


బసవరాజ్ బొమ్మైకు వినతిపత్రం అందజేస్తున్న స్టీల్‌ప్లాంటు ఇంటక్ కార్మిక నాయకుడు పీవీ నగేష్

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని, ఇప్పటికే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ లేబర్, టెక్స్‌టైల్స్ స్కిల్ డెవలప్‌మెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బసవరాజ్ బొమ్మైకు ఉక్కు ఇంటక్ కార్మిక నేత పీవీ నగేష్ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి సమస్యలను తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను విధుల నుంచి తప్పించడం వల్ల కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, చాలీచాలనీ జీతాలతో జీవనం సాగిస్తున్న కార్మికుల పొట్టకొట్టొదని విన్నవించారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

ఏపీ పీజీ ఈసెట్ పరీక్షలు ప్రారంభం


పరీక్ష సెట్ కోడ్‌ను ఎంపిక చేస్తున్న ఏయూ వీసీ జీపీ రాజశేఖర్

సిరిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఎంటెక్, ఎం.ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీ ఈసెట్-2025 ప్రవేశ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఏయూ నిర్వహిస్తున్న ఈ ప్రవేశ పరీక్ష సెట్ కోడ్‌ను ఏయూ వీసీ జీపీ రాజశేఖర్ విడుదల చేశారు. ఉదయం సెషన్‌లో నిర్వహించిన పరీక్షలకు 92 శాతం మంది విద్యార్థులు హాజరు కాగా, మధ్యాహ్నం సెషన్‌లో నిర్వహించిన పరీక్షలకు 82 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నిర్వహించిన సెట్ నెంబర్ ఎంపిక ప్రక్రియలో రెక్టార్ ఎన్.కిషోర్‌బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శశిభూషణరావు, సెట్ కన్వీనర్ పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. శని, ఆదివారాల్లో కూడా ఈ పరీక్షలు జరుగుతాయని కన్వీనర్ తెలిపారు.

మానసిక పరిస్థితి మెరుగుకు యోగా


విశాఖపట్నం ఆర్టీసీ డిపో ఆవరణలో యోగా సాధన చేస్తున్న ఉద్యోగులు

ద్వారకాబస్‌స్టేషన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖపట్నం డిపోలో శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు యోగా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21న రామకృష్ణాబీచ్ వేదికగా విశాఖలో జరగనున్న యోగాలో పాల్గొనేందుకు ముందుగా ఇక్కడ సాధన తరగతులు నిర్వహించారు. విశాఖపట్నం డిపో మేనేజర్ గంగాధర్ వీటిని ప్రారంభించారు.ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 21న ఆర్కే బీచ్‌లో లక్షలాదిమందితో యోగా జరగనుందని అన్నారు. యోగాంధ్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, అందువల్ల దీన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యోగా వల్ల శారీరక, మానసిక రుగ్మతలకు సాంత్వన కలుగుతుందని, ఏకాగ్రత అలవడుతుందన్నారు. విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఐవీవీసీ దుర్గా ప్రసాద్, ట్రాఫిక్, గ్యారేజీ, అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో ఖైదీల ఆసనాలు..

ఆరిలోవ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఖైదీల మానసిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు యోగా ఎంతగానో ఉపకరిస్తుందని కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ మహేష్ బాబు అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం జైలులోని ఓపెన్ ఆడిటోరియంలో ఖైదీలతో గంట సేపు యోగాసనాలు వేయించారు. యోగా మానసిక ప్రశాంతత అందించి మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని, ఈ నెల 21తో యోగా సాధన ముగుస్తుందని సూపరింటెండెంట్ మహేష్‌బాబు తెలిపారు. జైలు అధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'రోజూ యోగా చేద్దాం..మంచి ఆరోగ్యాన్ని పొందుదామ'ని ఖైదీలు నినదించారు. అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.


కేంద్ర కారాగారంలో యోగా సాధన చేస్తున్న ఖైదీలు

8న ఆరిలోవలో జానపద కళాసంబరాలు

ఆరిలోవ, జూన్6(ఆంధ్రజ్యోతి) ఆరిలోవలో గల నవచైతన్య కళా సంస్థ 22వ వార్శికోత్సవం సందర్భంగా ఆదివారం జానపద కళా సంబరాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి సరగడ చిన్నరెడ్డి తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ జానపద కళా సంబరాలను ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఆరిలోవ శివాజీనగర్-2లోని ముత్యమాంబ గుడి ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోర్టు స్టేడియంలో యోగాంధ్ర వేడుకలు రేపు

అక్కయ్యపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న పోర్టు స్టేడియంలో వెయ్యిమందితో యోగాంధ్ర -2025 వేడుకలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ రోజు ఉదయం 6-30 గంటల నుంచి యోగా సంఘ సభ్యులు, యూసీడీ సభ్యులు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్లు వెయ్యిమంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై యోగాసనాలు వేస్తారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు చేపట్టాల్సిన చర్యలను తెలుపుతూ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. యోగాసనాలు వేసే స్థలంలో సాధకులకు శిక్షకులు కనిపించేలా వేదిక వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అందరూ స్వచ్ఛందంగా కదిలి వచ్చేలా అధికారులు బాధ్యత తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి యోగాంధ్ర వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.

కుటుంబ సభ్యులకు మానసిక రోగి అప్పగింత


కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న శ్రద్ధా ప్రతినిధులు

అక్కయ్యపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని జీవీఎంసీ ఏయూటీడీ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందుతున్న మానసిక రోగి రాంబిహారి (35)ని అతడి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. బిహార్‌లోని దర్భంగ జిల్లా సిసవునా గ్రామానికి చెందిన రాంబిహారి మూడేళ్ల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇల్లు వదిలి లూధియానా వెళ్లిపోయాడు. అక్కడ బిచ్చగాళ్లతో స్నేహం చేయడంతో నల్లమందుకు అలవాటు పడి మానసిక ఆరోగ్యం దెబ్బతింది. ఎక్కడెక్కడో తిరిగి విశాఖపట్నం వచ్చేశాడు. గతేడాది రైల్వే స్టేషన్‌లో తిరుగుతున్న సమయంలో ఏయూటీడీ సిబ్బంది పరిశీలనలో పట్టుబడ్డాడు. ఆయనను జీవీఎంసీ షెల్టర్‌కు తరలించి శ్రద్ధా వారు ఇచ్చిన మందులు వాడడంతో తొందరగానే కోలుకున్నాడు. విశాఖ నుంచి నేరుగా తీసుకెళ్లి తన గ్రామంలో తల్లి కౌశల్య ముఖియాకి, సోదరుడు రాజ్‌కుమార్ ముఖియాకు క్షేమంగా అప్పగించినట్లు చెప్పారు.

లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణపై అవగాహన


ప్రమాద నివారణ పద్ధతులపై వీధి నాటకం ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ దినోత్సవం సందర్భంగా వాల్తేరు రైల్వే ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వారం రోజులు జరిగే ఈ కార్యక్రమాలలో లెవెల్ క్రాసింగ్‌ల వద్ద సురక్షితమైన పద్ధతులు పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 'ప్రజలకు మంచి చేసే నిర్ణయాలు, ప్రతిసారీ సురక్షితమైన నిర్ణయాలు' అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం డివిజన్ ప్రధాన కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు చేపట్టిన ర్యాలీని వాల్తేరు రైల్వే అదనపు రైల్వే మేనేజర్లు మనోజ్‌కుమార్ సాహు, శాంతారామ్, సీనియర్ సేఫ్టీ ఆఫీసర్ ఎం.కె.సాహు ప్రారంభించారు. అంతకుముందు డీఆర్ఎం కార్యాలయం వద్ద సివిల్ డిఫెన్స్ వలంటీర్లు ప్రదర్శించిన లెవెల్ క్రాసింగ్‌ల వద్ద జరిగే సాధారణ ప్రమాదాలు, పాటించాల్సిన సురక్షిత పద్ధతులు తెలిపే వీధి నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అదనపు రైల్వే మేనేజర్లు మాట్లాడుతూ లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రజలు భద్రత ప్రమాణాలు, రైల్వే నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని పేర్కొన్నారు. వాల్తేరు డివిజన్ పరిధిలోని అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్లు, రైల్వే ట్రాక్‌ల సమీపంలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పీ వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ కె.వై.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భద్రతా కోర్సుల విద్యార్థుల స్నాతకోత్సవం


ధ్రువపత్రాలు పొందిన విద్యార్థులతో డా.కె.వి.రమణ, అతిథులు

కంచరపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలలో భద్రతా కోర్సు (2023-24 బ్యాచ్) విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, స్టీల్ జనరల్ మేనేజర్ (శిక్షణ) టీకేఎస్ఆర్.ఠాగూర్ చేతుల మీదుగా ధ్రువపత్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత కోర్సుల ప్రాధాన్యతను వివరించారు. అభ్యర్థులు తమ ప్రావీణ్యంతో పాటు తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా మెసులుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.బీవీ.లక్ష్మణరావు,ఎ.వరహాలు, వి.శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై నేడు అవగాహన సదస్సు

అక్కయ్యపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ దిశగా విద్యార్థులకు కావాల్సిన 4-సి నైపుణ్యాలు, నేటి టెక్నాలజీ యుగంలో చదువులు, మాదక ద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిపై అవగాహన తదితర విషయాలపై శనివారం ఉదయం 10 గంటలకు అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న జాతీయ జీఎస్టీ కస్టమ్స్ నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బాల వికాస్ ఫౌండేషన్ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. విద్యార్థుల జీవితాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ ఎంతటి ప్రమాదకరమో సీనియర్ ఐఆర్ఎస్ అధికారి, నాసిన్ అకాడమీ డైరెక్టర్ ఈదర రవికిరణ్ ముఖ్య వక్తగా ఉపన్యసిస్తారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐటీఐలో 136 మందికి సీట్ల కేటాయింపు


కౌన్సెలింగ్‌లో ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

కంచరపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో జరుగుతున్న ప్రవేశాల కౌన్సెలింగ్‌లో భాగంగా శుక్రవారం 136 సీట్లు భర్తీచేసినట్టు ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. 480వ ర్యాంకు నుంచి 1041వ ర్యాంకు వరకు అభ్యర్థులను పిలవగా వీరిలో 240 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారన్నారు. ప్రతిభ ప్రాతిపదికన వీరిలో 136 మందికి వివిధ ఐటీఐ ట్రేడుల్లో సీట్లు కేటాయించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. శనివారం 1041వ ర్యాంకు నుంచి 1663వ ర్యాంకు వరకు అభ్యర్థులకు కౌన్సెలింగ్ జరుగుతుంది. అభ్యర్థులు అన్ని ఒరిజనల్స్, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని శ్రీకాంత్ సూచించారు.

'పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ యత్నాలు దుర్మార్గం'


నిరసన శిబిరంలో నినదిస్తున్న నాయకులు

అక్కయ్యపాలెం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పోర్టు ఆసుపత్రి టెండర్‌కు ఎవరూ రాకపోయినా వాయిదాలు వేస్తూ కొత్త టెండర్ ఆహ్వానిస్తూ, ఎలాగైనా ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నించడం దుర్మార్గమని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మండిపడ్డారు. పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం శుక్రవారానికి 249 రోజులు పూర్తయింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రైవేటీకరణ వ్యవహారంపై కూటమి ప్రభుత్వంతో పాటు టీడీపీ, జనసేన పార్టీలు స్పందించాలన్నారు. ఆసుపత్రి ప్రైవేటీకరణ అనైతికమని, ఆసుపత్రి అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించాలనుకోవడం సరైనది కాదన్నారు. నిరసన కార్యక్రమంలో నాయకులు జె.సత్యనారాయణ, సీహెచ్ త్రినాథరావు, ఈశ్వరరావు, రాఘవులు పాల్గొన్నారు.

ఖజానా శాఖలో 34 మంది బదిలీ

» నిబంధనలకు విరుద్ధంగా చేశారంటూ ఆరోపణలు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఖజానా శాఖ పరిధిలో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా శుక్రవారం బదిలీలు చేపట్టారు. అన్ని కేడర్లు కలిపి 34 మందిని బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేశారని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఒకేచోట ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన వారిని బదిలీ చేయాలి. కానీ విశాఖలో ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన ఉద్యోగులు పలువురిని బదిలీల నుంచి తప్పించారని చెబుతున్నారు. అదేవిధంగా ఆప్షన్లకు భిన్నంగా వేరొకచోటకు బదిలీ చేశారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘం బేరర్ల పేరుతో కొందరు బదిలీ నుంచి మినహాయింపు పొందారని, దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదుచేస్తామని తెలిపారు. బదిలీల్లో జిల్లా అధికారులను కాదని రాష్ట్రస్థాయిలో కొందరు జోక్యం చేసుకోవడంతో గందరగోళం ఏర్పడిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఖజానా కార్యాలయంలో బదిలీలకు ఇప్పటికే 12మందితో వేసిన కమిటీ ఆమోదం తెలిపింది. అయితే దానికి ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా మార్పులు చేశారు. శుక్రవారం బదిలీల సమయంలో 12మంది కమిటీలో కేవలం ముగ్గురే హాజరుకావడంపై ఉద్యోగుల్లో అనుమానం వ్యక్తమైంది. బదిలీలకు సంబంధించి ఉన్నతాధికారి ఒత్తిడి తట్టుకోలేక జిల్లా ఖజానా అధికారి వై.సుధాకర్ సెలవుపై వెళ్లిపోయారు.

మామిడి వ్యాపారానికి కేంద్రంగా ఆనందపురం


ఆనందపురం జంక్షన్‌లో క్రేట్లలో విక్రయిస్తున్న వివిధ రకాల మామిడి పండ్లు

ఆనందపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పూలకే కాదు.. మామిడి పండ్లకు కూడా ఆనందపురం మార్కెట్ కేంద్రంగా మారింది. ఒకవైపు వివిధ రకాల పూలు, మరోవైపు మామిడి పండ్ల అమ్మకాలతో ఈ జంక్షన్ కిటకిటలాడు తోంది. నియోజకవర్గంలోని మూడు మండలాలతో పాటు విజయనగరం లోని పలు ప్రాంతాల నుంచి రైతులు టన్నుల కొద్దీ మామిడి పండ్లు విక్ర యానికి తీసుకువస్తున్నారు. ఈఏడాది విదేశాలకు మామిడి ఎగుమతులు ఎక్కువగా లేకపోవడంతో తోటల నుంచి నేరుగా ఆనందపురం జంక్షన్‌కు తీసుకువస్తున్నారు. పువ్వుల కొనుగోలుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వ్యాపారులు ఇక్కడికి రావడంతో మామిడి పండ్లకు గిరాకీ పెరిగింది. అర్ధరాత్రి 2 గంటల నుంచి పండ్ల లోడుతో వాహనాలు మార్కెట్‌కు చేరుకుంటున్నాయి. రోజుకి రెండు నుంచి మూడు లారీల వరకూ సరకులు అమ్ముడవుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. రకాన్ని బట్టి ఒక్కొక్క క్రేటు ధర రూ. 600 నుంచి రూ. 700 వరకూ విక్రయిస్తున్నారు. ఒక క్రేటులో సుమారు 60 నుంచి 70 పండ్లు ఉంటాయి.

రోడ్డు మధ్య యూజీడీ పనులు.. రాకపోకలకు ఇక్కట్లు


నక్కవానిపాలెం 60 అడుగుల కూడలిలో యూజీడీ పైపులైను వేసేందుకు తవ్విన దృశ్యం

సీతమ్మధార, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఎక్కువమంది తిరుగాడే రహదారిపై చేపట్టిన పనులు త్వరత్వరగా పూర్తిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రేటర్ విశాఖ 24వ వార్డు నక్కవానిపాలెంలో యూజీడీ పైపులైను పనులు చేపట్టారు. ఈ క్రమంలో నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డు కూడలిలో ఐదు రహదారులకు వెళ్లే మార్గంలో 400 ఎంఎం యూజీడీ పైపులైన్ల పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి తవ్వడంతో పాటు అటుగా రాకపోకలు సాగించడానికి వీలులేకుండా పోయింది. చిన్న తోవ ఉండటంతో ప్రమాదకరంగానే ఆ రహదారిలో ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మట్టికుప్పలపైనే పాదచారులు నడవాల్సిన పరిస్థితి నెలకొంది. యూజీడీ పనులు చేపట్టడంతో సమీపంలోని మ్యాన్ హోల్ నుంచి బురద నీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది.

ఘనంగా శివ పార్వతుల కల్యాణం



మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జగదాంబ జంక్షన్ లేపాక్షి సెంటర్‌లో ఉన్న విశ్వేశ్వర స్వామి బాల త్రిపురసుందరి అమ్మవారి ఆలయ ఆవరణలో ఏకాదశి పురస్కరించుకుని శివ పార్వతుల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి, సాయంత్రం కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. అలాగే ఇసుక కొండ సత్యనారాయణస్వామి ఆలయంలో స్వామివారి తిరు కల్యాణ మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం స్వామి కల్యాణ మహోత్సవం, 9న రథోత్సవం, 11న జేష్ట పౌర్ణమి వేడుకలు, 12న పుష్ప యాగం జరగనున్నట్టు ఆలయ ఈవో టి. రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

38వ వార్డులోని సమస్యలపై వినతి

మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 38వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ హరేంధిర ప్రసాద్‌ను కోరారు. శుక్రవారం ఆమె ఇన్‌చార్జి కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో నాలుగేళ్ల క్రితం వేసిన అండర్ గ్రౌండ్ డ్రెయిన్ వాటర్ పైపులు లీకవుతున్నాయని, ఈ విషయమై ఏఈ, డీఈలకు ఫిర్యాదు చేసినా..పట్టించుకోవడం లేదని తెలిపారు. అలాగే బుక్కా వీధిలో ఉన్న ఖాళీ స్థలంలో సామాజిక భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసినా.. ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి లేదన్నారు.

అల్లిపురం : జీవీఎంసీ 32 వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ఇన్‌చార్జి కమిషనర్ హరేంధిరప్రసాద్‌కు కార్పొరేటర్ కందుల నాగరాజు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలువతోటలో కల్యాణ మండపం పనులు పూర్తి చేయాలని, నేరెళ్ల కోనేరు వద్ద పిల్లల పార్కు ఏర్పాటు చేయాలని, వార్డులో డ్రైనేజీలను మరమ్మతు చేయాలని విన్నవించారు.

సీపీఐ నేత చండ్ర రాజేశ్వరరావుకు నివాళి


రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

అల్లిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : అల్లిపురంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు చండ్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే రెహమాన్ మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శిగా 28 ఏళ్లు పని చేసి బడుగు, బలహీన వర్గాల తరపున ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమతి సభ్యులు ఎంఏ బేగం, సీహెచ్ కాసుబాబు, జి. రాంబాబు, యు. నాగరాజు, అప్పన్న, అన్వేషి, సందీప్ పాల్గొన్నారు.

విశాఖ రైల్వే జోన్‌కు జీఎం నియామకంపై హర్షం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజేయస్వామి

మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌ను నియమించిన కేంద్ర ప్రభుత్వానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు, శుక్ర వారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల రైల్వే జోన్ అని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారని చెప్పారు.

డాబాగార్డెన్స్ : విశాఖపట్నం కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సందీప్ మాథుర్‌ను జనరల్ మేనేజర్‌గా నియమిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజుగౌడ్ ఆనందం వ్యక్తం చేశారు...

యాత హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. రైల్వే జోన్‌కు జీఎం నియమించడానికి కృషి చేసిన ఎంపీ శ్రీభరత్, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

జ్ఞానాపురం : కేంద్ర ప్రభుత్వం విశాఖలో రైల్వే జోన్ కార్యకలాపాలను ఎప్పటి నుంచి ప్రారంభి స్తుందో కచ్చితమైన తేదీని ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం. పైడిరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే జోన్‌కి జీఎంను నియమించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

చంద్రబాబు చొరవతో ఉత్తరాంధ్రకు మహర్దశ


మాట్లాడుతున్న గండి బాబ్జి

మహారాణిపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో ఉత్తరాంధ్రకు మహర్దశ పట్టిందని రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌ను నియమించడం శుభపరిణామమన్నారు. రైల్వే జోన్ రావడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు, స్థానిక అవసరాలకు తగ్గట్టుగా రైళ్లను తెప్పించుకోవచ్చునని, వ్యవసాయ, మత్స్య ఉత్పత్తుల రవాణాకు అవకాశాలు ఉంటాయని చెప్పారు. అలాగే నగరానికి ఐటీ కంపెనీలు రానుండడంతో త్వరలో మెట్రో వ్యవస్థ కూడా వస్తుందన్నారు. రాంబిల్లి, కొత్తవలస ప్రాంతాలను కలుపుతూ రింగు రోడ్డు వేయనున్నట్టు తెలిపారు.

మూడో విడత చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి మూడవ విడత సమర్పించనున్న చందనం అరగదీత శుక్రవారం నుంచి ప్రారంభించారు. తొలుత ఆలయ బాండాగారంలో గంగధార నీటిలో నానబెట్టి ఉంచిన గంధపు ముక్కలను బయటకు తీశారు. వాటిని అంతరాలయంలో ఉంచి పూజలు చేశారు. తరువాత ఆలయ నాల్గవ తరగతి సిబ్బంది పన్నెండు ప్రత్యేక శిలలపై చందనం అరగదీతను ప్రారంభించారు. మొదటి రోజు 34 కిలోల చందనం అరగతీయగా ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి, బాండాగారంలో భద్రపరిచారు.

అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలను శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన,పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం కల్యాణ క్రతువు జరిపారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

డాబాగార్డెన్స్ జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాల్లో జరిగిన వేసవి శిక్షణ తరగతులకు వచ్చిన విద్యార్థులు స్కూల్ సెలవు రోజుల్లోనూ రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజు సూచించారు. శుక్రవారం డాబాగార్డెన్స్ సూర్యాబాగ్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర గ్రంథాలయ శాఖ నిర్వహణలో జిల్లా గ్రంథాలయ సంస్థ సూచనలతో జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో 40 రోజుల పాటు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించామని చెప్పారు. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆయన బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ నరసింహం, పీవీఎన్‌రాజు, ఎల్. రాజేంద్రవర్మ, తదితరులు పాల్గొన్నారు.

అల్లిపురం : అల్లిపురం శాఖా గ్రంథాలయంలో నెల రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగి సింది. చివరి రోజు విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పీవీఎన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజు, తదితరులు పాల్గొన్నారు


బాలికకు బహుమతి అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజు

లక్ష్యం దాటిన రిజిస్ట్రేషన్లు

(5వ పేజీ తరువాయి)

మే నెలలో రిజిస్ట్రేషన్ల శాఖ లక్ష్యాన్ని దాటి మరీ ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రభుత్వం విశాఖ జిల్లాలో తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కలిపి రూ.203.68 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యం ఇవ్వగా వారు 101 శాతంతో 205.09 కోట్లు సాధించారు.

స్లాట్ విధానంతో మేలు

ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానం అమలు చేయడం వల్ల కక్షిదారులు వారికి నచ్చిన సమయంలో వచ్చి వారి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని వెళుతున్నారు. ఉదయాన్నే వచ్చి సాయంత్రం వరకూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉండాల్సిన అవసరం లేకుండా పోయింది. అనుకోకుండా ఏదైనా సాంకేతిక సమస్య ఉత్పన్నమైతే అందరినీ పంపించేసి, సాయంత్రం ఐదు గంటల తరువాత రమ్మని చెప్పి, అప్పుడు వ్యవహారాలు పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం అన్ని కార్యాలయాల్లోను స్లాట్ విధానంలోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీనిపై అంతా సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

- జి.బాలకృష్ణ, డీఐజీ

రేషన్ బియ్యం పక్కదారి

(5వ పేజీ తరువాయి)

రైస్ మిల్లులో పౌర సరఫరాల గోదాముల నుంచి వెళ్లినవి 30.75 టన్నులు, ప్లాస్టిక్ బ్యాగులలో ఉన్నవి 0.918 టన్నులు స్వాధీనం చేసుకున్నారు. కాగా పౌర సరఫరాల గోదాముల నుంచి వెళ్లిన 106.7 టన్నుల బియ్యానికి సంబంధించిన ఖాళీ సంచులను గుర్తించారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన రెండు మిల్లులపై 7-ఎ క్రిమినల్ కేసు నమోదుచేశామని భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్ తెలిపారు. అక్రమ నిల్వలను ఆనందపురం పౌర సరఫరాల గోదాముకు తరలించిన తరువాత మిల్లులను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఆనందపురం తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. దాడుల సందర్భంగా ఒక వ్యాన్‌ను, ఆటోను సీజ్ చేశారు.

అనకాపల్లి, విజయనగరం నుంచి రేషన్‌బియ్యం

అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌర సరఫరాల గోదాముల నుంచి రేషన్ డిపోలకు వెళ్లాల్సిన బియ్యాన్ని రైస్‌మిల్లులకు తరలించినట్టు ఆర్డీవో, ఇతర అధికారులు గుర్తించారు. బియ్యం సంచులపై ఉన్న లేబుల్ ఆధారంగా అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌరసరఫరాల గోదాముల నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఇంకా డిపోల్లో కార్డుదారులకు డీలర్లు కిలోకు ఇంత అని లెక్కగట్టి డబ్బులిస్తుంటారు. అలా సేకరించిన బియ్యాన్ని బస్తాలకు ఉండే సీల్ విప్పకుండా చిరు వ్యాపారులకు విక్రయిస్తే...వారు రైస్‌మిల్లులకు అమ్ముతున్నట్టు గుర్తించారు. ఈ సమాచారాన్ని అనకాపల్లి, విజయనగరం జిల్లాల పౌరసరఫరాలకు తెలియజేయాలని అధికారులు నిర్ణయించారు. లేబుళ్ల ద్వారా ఏఏ డిపోలకు చెందిన సరుకో నిర్ధారణ చేసుకున్న తరువాత వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల అధికారులకు సూచించనున్నారు. గోదాముల నుంచి రైస్ మిల్లులకు సరుకు రవాణాలో కీలకపాత్ర పోషించే వ్యాన్ డ్రైవర్లపై కేసులు నమోదుచేయాలని ఆయా జిల్లాల అధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఇక్కడ అధికారులు నిర్ణయించారు.

తీరుమారని మిల్లర్లు

పెద్దిపాలెంలో మూడు రైస్ మిల్లులు ఉన్నాయి. ఈ మిల్లులపై ఎప్పటికప్పుడు అధికారులు దాడులు చేసి రేషన్ బియ్యం పట్టుకుని కేసులు నమోదుచేస్తున్నారు. కొన్ని కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అయినా మిల్లుల యజమానుల తీరులో మార్పులేదు. పౌర సరఫరాల శాఖ చట్టంలో సవరణల మేరకు రైస్ మిల్లు సీజ్ చేసిన తరువాత బ్యాంకు గ్యారంటీ చెల్లిస్తే వెంటనే తెరుచుకునే వీలుంది.

దీనిని ఆసరాగా చేసుకుని మిల్లుల యజమానులు అక్రమ వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలావుండగా అధికారులు దాడి చేస్తారన్న విషయం తెలుసుకున్న మిల్లర్లు అప్రమత్తమై రెండు, మూడు లారీల్లో బియ్యం మరో ప్రాంతానికి తరలించినట్టు చెబుతున్నారు.

ఘనంగా కల్యాణ వేంకటేశ్వరుడి

దివ్య తిరు కల్యాణం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

అగనంపూడి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 79వ వార్డు పరిధి అగనంపూడిలోని శాంతినగర్‌లో కొలువై యున్న శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం దివ్య తిరు కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. పలు జంటలు కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల ఈకే చారి, కమిటీ ప్రతినిధులు నరసింగరావు, సాయిబ్ నాయుడు, మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, సోమశేఖర్, మోహిని, నాగలక్ష్మి, గురునాథ్, సత్యనారాయణ, చిన్ని పాల్గొన్నారు.

86 వార్డులో డ్రైడే ఫ్రైడే

ఆటోనగర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 86వ వార్డు పాత కూర్మన్నపాలెం రామాలయం వద్ద శుక్రవారం మలేరియా విభాగం ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ఏఎంవోహెచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో నివారించవచ్చన్నారు. దోమల నియత్రణకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి వేగుంట శ్రీనివాస్, మలేరియా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న వేంకటేశ్వర ఆలయ గిరి ప్రదక్షిణ

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ శ్రీవెంకటేశ్వర ఆలయ గిరి ప్రదక్షిణ ఈ నెల 10వ తేదిన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు గిరి ప్రదక్షణ ప్రారంభం కానుందని, ప్రదక్షణలో పాల్గొనే భక్తులు టార్చ్‌లైట్లు తెచ్చుకోవాలని ఆలయ కమిటీ ప్రతినిధులు సూచించారు. గిరి ప్రదక్షణకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణం

» వైభవంగా తిరుమల బాలాజీ దివ్యక్షేత్ర బ్రహ్మోత్సవాలు



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



ఉత్సవాన్ని వీక్షిస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి

అక్కిరెడ్డిపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో తిరుమల బాలాజీ దివ్యక్షేత్ర ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బాగంగా శుక్రవారం నిర్వహించిన శ్రీనివాస కల్యాణం భక్తులను ఆద్యంతం భక్తపరవశులను చేసింది. వేకువజామున వేదపండితులు శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహానికి 108 పంచామృత కలశాలతో అభిషేకించి, అనంతరం ప్రత్యేకంగా అలంకరించబడిన సూర్యప్రభ వాహనంపై శ్రీవారిని ఆశీనులను చేసి ఎస్టీబిఎల్ మాడవీధుల్లో మేళతాళాలు, కోలాటాలతో ఊరేగించారు. సాయంత్రం దివ్యక్షేత్ర కల్యాణ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని అధిష్ఠించారు. ఎస్టీబీఎల్ చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు దంపతులు కల్యాణ పెద్దలుగా కంకణాలు ధరించగా, టీటీడీకి చెందిన వేదపండితులు హైందవ సంప్రదాయ పద్ధతిలో శ్రీనివాసుడి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో పాటు పాలకమండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించారు. అనంతరం పాలకమండలి సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ పీఠపూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెదగంట్యాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 65వ వార్డు గరుడాద్రిపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరాలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించారు. గాజువాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ధ్వజస్తంభ పీఠపూజ చేశారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణ, నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీరామమూర్తి రాజు, పార్వతిదేవి, మిత్తన అప్పలరెడ్డి, లక్ష్మి, పెంటకోట నాగేశ్వరరావు, ఆకుల అప్పల సూరి, రామలక్ష్మి, సాలాపు రామారావు తదితరులు పాల్గొన్నారు. స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు ప్రకటించారు.

సౌర విద్యుత్‌తో బహుళ ప్రయోజనాలు



అవగాహన కల్పిస్తున్న ఈపీడీసీఎల్ ఏడీసీ ఎ.పార్థసారథి, ఏఈ రామకృష్ణ

ఆటోనగర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ బిల్లు తగ్గించుకోవాలంటే విధిగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనలో పథకంలో చేరి సోలార్ రూఫ్‌టాప్‌ను నిర్మించుకోవాలని ఈపీడీసీఎల్ ఏడీసీ అడబాల పార్థసారథి, ఏఈ రాయుడు రామకృష్ణ పేర్కొన్నారు. జీవీఎంసీ 70వ వార్డు డ్రైవర్స్ కాలనీ, శ్రీనివాస నగర్‌లో శుక్రవారం సోలార్ రూఫ్ టాప్‌పై ఇంటింటికీ నిర్వహించిన సర్వేల్లో భాగంగా వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు కరెంటు బిల్లులను తగ్గించటమే కాకుండా ఇంధన రంగంలో భారత్ స్వావలంబన దిశగా పయనించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ ద్వారా వినియోగదారులకు లబ్ధి చేకూరుస్తోందన్నారు.ఒక కిలోవాట్ వ్యవస్థకు రూ.30 వేలు, ఉత్పత్తి అయ్యే 120 యూనిట్లు, వినియోగదారునకు ప్రస్తుతం రూ.1000 బిల్లు వస్తుంటే సోలార్ ఏర్పాటు తర్వాత రూ.338 వస్తుందన్నారు. దీనివల్ల ఏడాదికి రూ.8 వేలు ఆదా అవుతుందన్నారు. 2 కిలోవాట్ల వ్యవస్థకు రూ.60 వేలు, 3 కిలోవాట్ల వ్యవస్థకు రూ.78 వేలు కేంద్రం నుంచి రాయితీ లభిస్తుందన్నారు. పెట్టుబడుల కోసం ఎటువంటి పూచీకత్తు లేకుండా తక్కువ వడ్డీకే రుణం తీసుకొనే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సౌర విద్యుత్ వలన కలిగే బహుళ ప్రయోజనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కేవీఎస్ శంకరరావు, వేగి పాపారావు, కృష్ణ, వీబీఎల్ మూర్తి, విద్యుత్ విభాగ సిబ్బంది, లైన్‌మెన్లు పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

శతశాతం పాఠ్య పుస్తకాలు పంపిణీ

గాజువాక, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ దాదాపు శత శాతం పూర్తయింది. ఉమ్మడి విశాఖ జిల్లాలోని 46 మండలాల్లో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 14,17,626 పుస్తకాలు అవసరం కాగా, ఇప్పటి వరకూ 14,16,448 పుస్తకాలు (99.91 శాతం) పంపిణీ చేశారు.ఇంకా కొన్ని పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇవి మైనార్టీ సబ్జెక్ట్ పుస్తకాలని, వాటిని కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని ప్రభుత్వ పాఠ్యపుస్తకాల డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ సారథ్యంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పుస్తకాలు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు

గాజువాక, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : గాజువాక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు తుంపాల శ్రీరామ్మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భగా వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా గ్రంథాలయం ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. గ్రంథాలయాధికారి చంద్రకళ మాట్లాడుతూ ప్రతి రోజు ఓ కొత్త అధ్యాయనంతో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం'

కూర్మన్నపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన ఉండాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేటర్ బొండా జగన్, జీవీఎంసీ ఏఎంవోహెచ్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ శానిటరీ విభాగం ఆధ్వర్యంలో 87వ వార్డులోని కాశీపాలెంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఇళ్లలోని ఫ్రిడ్జ్‌లు, ఏసీలు, కొబ్బరి బొండాలు, పాడైన టైర్లలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. వారానికి ఒక రోజు డ్రైడేని పాటించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ అధికారులు కోటేశ్వరరావు, అప్పారావు, విశ్వేశ్వరరావు, నాగభూషణం, పరమానందం, పరమేశ్వరరావు, సన్యాసిరావు, నరేష్ కుమార్, నీలిమ, సంధ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించవద్దు

» స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బసవరాజ్ బొమ్మైకు 'ఇంటక్' వినతి



బసవరాజ్ బొమ్మైకు వినతిపత్రం అందజేస్తున్న స్టీల్‌ప్లాంటు ఇంటక్ కార్మిక నాయకుడు పీవీ నగేష్

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని, ఇప్పటికే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ లేబర్, టెక్స్‌టైల్స్ స్కిల్ డెవలప్‌మెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బసవరాజ్ బొమ్మైకు ఉక్కు ఇంటక్ కార్మిక నేత పీవీ నగేష్ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి సమస్యలను తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను విధుల నుంచి తప్పించడం వల్ల కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, చాలీచాలనీ జీతాలతో జీవనం సాగిస్తున్న కార్మికుల పొట్టకొట్టొద్దని విన్నవించారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

యోగాతో మంచి ఆరోగ్యం

» తహసీల్దార్ శ్రీవల్లి

అగనంపూడి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని గాజువాక తహసీల్దార్ తేట శ్రీవల్లి పేర్కొన్నారు. ప్రజాపిత ఈశ్వరీ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారీస్ సంస్థ స్థానిక శాఖ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో దివ్యజ్యోతి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన యోగా అవగాహన కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాటాడుతూ నిత్యం యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ఈ నెల 21 జరిగే యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూబీఐ బ్యాంకు మేనేజర్ సుధారాణి, సంస్థ ప్రతినిధులు సోమేశ్వరి, రామకోటి, స్థానిక నాయకులు బి.సత్యనారాయణ, బొండా ఈశ్వరరావు, సత్యవతి, కోటి, నరసింహమూర్తి, రాము, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆర్థికాభివృద్ధికి డీసీసీబీ చేయూత

» డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు



నాబార్డ్ అధికారులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : గిరిజనులు కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధాన్యాలు, చింతపండు తదితర పంటలు పండించేందుకు డీసీసీబీ తగిన చేయూత ఇస్తుందని, రాయితీతో కూడి రుణసౌకర్యం కల్పిస్తుందని డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు అన్నారు. విజయవాడ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన ఉన్నతస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. సమావేశం వివరాలను ఆయన వెల్లడించారు.

డీసీసీబీ పరిధిలోని రైతులకు ఇచ్చే రుణాలపై రాయితీ పెంచాలని, చిన్న, సన్నకారు రైతులకు ఇచ్చే పంట రుణాల పరిమితి పెంచాలని సూచించినట్టు తెలిపారు. జాతీయ బ్యాంకుల వలే రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అందించేందుకు డీసీసీబీ శాఖలు పెంచాలని కోరినట్టు చెప్పారు. తన సూచనలపై నాబార్డ్ అధికారులు స్పందిస్తూ.. త్వరలోనే గిరిజన ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి తగు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారని తాతారావు తెలిపారు. సమావేశంలో నాబార్డు వైజాగ్ సీఈవో డీవీఎస్ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

పెందుర్తిరూరల్: మండలంలోని పెదగాడి గోశాల వద్ద నూతనంగా నిర్మించిన రాజశ్యామల సమేత మహా కాలభైరవ ఆలయంలో శుక్రవారం నుంచి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. కాలభైరవ ఉపాసకులు విశ్వసాయి గురూజీ సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శృంగేరీ పీఠం (పాలక్కడ్) వేద పాఠశాల ప్రధానాచార్యులు బి. నిర్మలమందహాస్ శర్మ నేతృత్వంలో పండితులు పూజలు చేస్తున్నారు.

సినిమా గైడ్

- **హౌస్‌ఫుల్-3** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **గది** : రమాదేవి
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (వరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 20, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 32, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 40, ఆనపకాయ 14,కాలీఫ్లవర్ 36, క్యాబేజి 17, క్యారెట్ 36 దొండకాయలు 28, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 84, అల్లం (పాతది)52, బరబాటి 36, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 80, బద్దచిక్కుడు 44, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 140, కీరదోస 36, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 40, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, మామిడికాయలు 20, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	535
విజయనగరం	539
శ్రీకాకుళం	539

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	90
లైవ్ ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

రైల్వేజోన్‌కు జీఎం నియామకం శుభశూచకం

» పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



మాట్లాడుతున్న గణబాబు

గోపాలపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): విశాఖ రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్ నియమితులు కావడం ఉత్తరాంధ్ర అభివృద్ధికి శుభపరిణామని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ రైల్వే జోన్‌కు తొలి జనరల్ మేనేజర్‌గా సందీప్‌ను నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేయడంతో రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారం మరింత సులభతరమౌతుందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో ప్రధాని చేతుల మీదుగా రూ.75వేల కోట్ల జాతీయ రహదారి ప్రాజెక్టలకు, రూ.72వేల కోట్లతో రైల్వే ప్రాజెక్టులను శంకుస్థాపనలు చేసిన విషయం గుర్తు చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు ఆరిలోవలో స్థలం కేటాయించడంతో పాటు రూ.149 కోట్లతో రైల్వే జోన్‌కు భవన నిర్మాణం పనులు జరగడం చంద్రబాబు కృషికి నిదర్శనమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానితో ఎప్పటికప్పుడు సమావేశమై రాష్ట్రంలోని అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నా రు. విశాఖ రైల్వే జోన్‌కు జీఎంను నియమించడంతో భవిష్యత్తులో విశాఖకు మరింత గుర్తింపు లభిస్తుందని అన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు సహరించిన ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఈ సందర్భంగా గణబాబు కృతజ్ఞతలు తెలిపారు.

పెందుర్తి పరిసరాల్లో కార్డెన్ సెర్చ్



గంగిరెడ్డి కాలనీలో వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ, పోలీసులు

పెందుర్తి/ వేపగుంట జూన్ 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో నేరాల నియం త్రణలో భాగంగా పలు ప్రాంతాల్లో సీఐ కెవీ సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శు క్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వేపగుంట గంగిరెడ్డి, ఎరుకల కాలనీల్లో తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో నాకాబందీ చేపట్టారు. అనుమానాస్పద, సమస్యాత్మక ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీఐ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై సమాచారం ఇవ్వాలని ప్రజలను సూచించారు.

విద్యతో పాటు వినోదం అవసరం

పెదగంట్యాడ, జూన్ 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యతో పాటు వినోదం అవసరమని ఎంఈవో కె.రమణాజీ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కథల పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెంపొందుతున్నారు.. సాహిత్యసుధ వ్యవస్థాపకులు అద్దంకి రాఘవాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటవిడుపుగా ఈ వేసవి శిబిరాలు ఉంటాయన్నాయన్నారు. శాఖాగ్రంథాలయ అధికారి పీవీ రమణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వివిధ అంశాల పోటీల్లో విజేతలకు ఎంఈవో చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠకులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మల్కాపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 61వ వార్డు ప్రకాశనగర్‌లో మల్కాపురం మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ జోన్- 5 కమిషనర్ బి. రాము హాజరై మాట్లాడారు. ప్రస్తుతం సీజనల్ వ్యా ధులు డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా ప్రబలే అవకాశాలున్నాయని హెచ్చరించారు. అందువల్ల పరిసరాల శుభ్రత పాటించాలని స్థా నికులకు సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే, పర్యావరణానికి హాని చేకూరే ప్లాస్టిక్ వినియోగించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం ఇన్‌స్పెక్టర్ రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రమేశ్, నవరత్నం, సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా లలితా సుబ్రహ్మణ్యేశ్వర సమేత మల్లికార్జున విగ్రహ ప్రతిష్ఠ



మర్రిపాలెం ఉడా లే అవుట్‌లో స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గణబాబు, తదితరులు

ఎన్ఏడీ జంక్షన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మర్రిపాలెం ఉడా లే అవుట్ వాటర్ ట్యాంక్ వద్ద నూతన ఆలయంలో లలితా సుబ్రమణ్యేశ్వర సమేత మల్లికార్జున విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేష హోమాలు, కళాన్యాసహవనం, గర్త న్యాసం, బీజన్యాసం, యంత్రప్రతిష్ఠలు, ఆలయశిఖర, విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం, శాంతి కల్యాణం తదితర పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు వ్యాపారవేత్త మండవ రవికుమార్ ఆర్థిక సహకారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ దర్శించుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాలెం ఉడాలే అవుట్ కాలనీ అధ్యక్షుడు మండవ వాసుదేవరావు, కార్యదర్శి సురేశ్, ఇతర సభ్యులు, కాలనీనాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వినతి



బీఎంఎస్ జాతీయ అధ్యక్షుడుకు వినతి పత్రమిస్తున్న స్టీల్‌ప్లాంట్ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ కాకుండా చేయాలని, ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ బీఎంఎస్ జాతీయ అధ్యక్షుడు హిరణ్మయి పాండేకు స్టీల్‌ప్లాంటు బీఎంఎస్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. విశాఖ పర్యటనలో భాగంగా నగరానికి విచ్చేసిన పాండేను స్టీల్‌ప్లాంటు నాయకులు కలిసి సమస్యలను విన్నవించారు. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, కార్మికులకు ఆపిన ఈఎల్స్ అనుమతించాలని, విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలని, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై పాండే స్పందిస్తూ.. ఉక్కు మంత్రిత్వశాఖతో మాట్లాడతానని హామీ ఇచ్చారని బీఎంఎస్ నాయకులు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో స్టీల్ ఫెడరేషన్ అధ్యక్షుడు కొమ్మినేని శ్రీనివాసరావు, నాయకులు జెర్రిపోతుల మరణ, ఎంవీఎస్ నాయుడు, జాతీయ ఉపాధ్యక్షుడు మళ్ల జగదీశ్వరరావు ఉన్నారు.

చండ్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి

పెదగంట్యాడ, మే 6 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ జాతీయ సమితి పూర్వ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ పాల్గొని రాజేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి రాజేశ్వరరావు ఎనలేని కృషి చేశారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి, సీపీఐ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు, కె.పోతయ్య, పి.పద్మ, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

» ఎమ్మెల్యే పల్లాకు కార్పొరేటర్ అనూష వినతి



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ అనూష

అక్కిరెడ్డిపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): విశాఖ డెయిరీ నుంచి వెలువడే జల, వాయు కాలుష్యాల నుంచి అక్కిరెడ్డిపాలెం పరిసర కాలనీల ప్రజలను రక్షించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు 68 వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష కోరారు. శుక్రవారం జీవీఎంసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వార్డులోని ప్రధాన సమస్యలను కార్పొరేటర్ అనూష వివరించారు. డెయిరీ నుంచి వచ్చే వ్యర్థ జలాలు నేరుగా పోర్టు డ్రెయిన్‌కు కలిపేలా కాలువ నిర్మించడంతో పాటు అక్కిరెడ్డిపాలెం హైస్కూలు నుంచి పంచవటి కాలనీ వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని కోరారు. అలాగే గుడివాడ అప్పన్న కాలనీ రహదారిని విస్తరించడంతో పాటు రామ్‌నగర్, కాళికానగర్‌లలో సామాజిక భవనాలను నిర్మించాలని కోరారు. మిందిలో ఉన్న తాగునీటి ట్యాంక్ నిల్వ సామర్థ్యం పెంచి మింది పరిసర కాలనీల ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించి వార్డు అబివృద్ధికి సహకరించాలని అనూష కోరారు. ఈ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్టు అనూష తెలిపారు.

క్యాబ్ డ్రైవర్ అదృశ్యంపై ఫిర్యాదు



అదృశ్యమైన వరప్రసాద్ (ఫైల్‌ఫోటో)

పెందుర్తి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): క్యాబ్ డ్రైవర్ అదృశ్యంపై శుక్రవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందింది. సీఐ కేవీ సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి సమీపంలోని దొగ్గవానిపాలెం సాయినిరంజన్ కాలనీకి చెందిన కరికూరి వర ప్రసాద్ (30) భార్య అరుణ ఇద్దరు పిల్లలతో ఉంటున్నారు. క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న అతను రెండు రోజుల క్రితం వృత్తిరీత్యా పని ఉందంటూ.. ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భార్య అరుణ బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితంలేకపోయింది. సెల్‌ఫోన్‌కు కాల్ చేసినా అతను స్పందించలేదు. ఆమె పోలీసులను ఆశ్రయించారు. హెచ్‌సీ బి.అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

వేసవి శిబిరాల నిర్వహణ భేష్



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన కార్యదర్శి కుమార్‌రాజు

మల్కాపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గత 40 రోజుల పాటు చిన్నారులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన కార్యదర్శి బి.కుమార్‌రాజు అన్నారు. గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వేసవి శిబిరాలనిర్వహణకు కృషి చేసి లైబ్రేరియన్‌ను అజేయ్‌కుమార్‌ను ప్రశంసించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన బాలలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా.. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కిసలీస్, టీడీపీ నాయకులు మజ్జి సోమేశ్, ప్రముఖ కార్మిక నాయకులు సత్యానందం, టి.శ్రీరామ్మూర్తి, ఎస్ఎస్ఏస్ అధికారులు ఇపీఎస్ భాగ్యలక్ష్మి, అనసూయదేవి తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిథులను గ్రంథాలయాధికారి సత్కరించారు.

ఎండ ప్రచండం

వడదెబ్బ తగిలితే ప్రాణాలకే ప్రమాదం

» నీరసించినవారిని నిర్లక్ష్యం చేయొద్దు
» వర్షాలు కురిశాయని ధీమా వద్దు..
» వాతావరణంతో పారాహుషార్

ఎంవీపీ కాలనీ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్.. మే నెలలో కూడా వర్షాలు కురిశాయి.. ఇక ఫరవాలేదని ధీమాగా ఉంటే తప్పులో కాలేసినట్లే! నగరంలో.. ఆ మాటకొస్తే ఉమ్మడి జిల్లాలో మిశ్రమ వాతావరణపరిస్థితులు నెలకొన్నాయి. రెండు, మూడు భారీ వర్షాలు కురిసినా భూమి చల్లారలేదు.. సరికదా.. సూర్య తాపానికి భగ్గుమంటోంది. ఒక్కోసారి సూర్యోదయం కాగానే గంటన్నర వ్యవధిలోనే భానుడు తారెత్తిస్తున్నాడు. జూన్ నెలారంభం నుంచి ఉక్కపోతతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీనికితోడు నిర్వహణ పేరిట విద్యుత్తు సరఫరాకూ తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఓ పక్క ఎండతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయంలో, విద్యుత్తు సరఫరా నిలిపివేస్తుండడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆరుబయటకు వెళ్లినవారు సూర్య తాపానికి సొమ్మసిల్లి పోతుంటే, ఇళ్లలో ఉంటున్నవారు విద్యుత్తు లేక, ఉక్కబోతతో ఊపిరాడక సతమతమవుతున్నారు. వేసవి వేడిమిని శరీరం తట్టుకున్నట్లే కనిపిస్తుంది. కానీ ఒక్కోసారి అదే ప్రాణాంతకమవుతుంది. మనకు తెలియకుండానే డీ హైడ్రేషన్ కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై, తక్షణ చికిత్స లభించకపోతే ప్రాణాలకు ప్రమాదమవుతుంది.

నగరంలో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఎండ వేడిమితో పాటు, వేడి గాలులు, తీవ్ర ఉక్కపోత వల్ల శరీరం నీరసించిపోతుంది. విపరీతమైన చెమట వల్ల శరీరం డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. అధిక చెమట వల్ల సోడియం, పొటాషియం స్థాయిలు తగ్గిపోయి వడదెబ్బ తగులుతుంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



వడదెబ్బ లక్షణాలు

- వణుకు పుట్టడం
- మగత నిద్ర లేదా కలవరింతలు
- ఫిట్స్ లేదా పాక్షిక అపస్మారక స్థితి రావడం
- చెమట పట్టకపోవడం
- శరీర ఉష్ణోగ్రత పెరగడం

ఏం చేయాలి?

- నీరు, పండ్లరసాలు, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.
- ఒ.ఆర్.ఎస్. ద్రావణం కూడా చాలా మంచిది. రక్తపోటు పరిశీలించాలి.
- శరీరంలోంచి నీరు బయటకు పోతుంటే దానిని తిరిగి భర్తీ చేసేలా మన చర్యలు ఉండాలి.
- లేత రంగులు, తేలికైన నూలు దుస్తులు ధరించాలి.
- రోజుకు పది నుంచి పదిహేను గ్లాసుల నీటిని తాగాలి. ఒకేసారి ఎక్కువ తాగినా, మూత్రం నుంచి సోడియం, పొటాషియం బయటకు పోయే అవకాశం ఉంది.
- రెండు పూటలా స్నానం చేయడం, భోజనం మితంగా తినడం, ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచడం అవసరం.
- సాధ్యమైనంత వరకూ ఇంటి పట్టునే ఉండాలి. తప్పనిసరై వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి ధరించాలి.
- మరీ నీరసించి పోతుంటే.. వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాలి.

ఇలా చేయొద్దు

- మధ్యాహ్నం ఎండలోనూ, వేడి ఎక్కువగా ఉన్న సమయంలోనూ తిరగకూడదు.
- అతి శీతల ద్రవాలు, కూల్ డ్రింక్స్ వంటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.
- వేడికి త్వరగా ఆహారం పాడవుతుంది కాబట్టి, బయటి తిండి తినకపోవడమే మంచిది.
- ఎక్కువ శరీర శ్రమ లేకుండా చూసుకోవడంతో పాటు శారీరక వ్యాయామం అవసరమైనంత వరకే చేయాలి.
- ముదురు రంగు దుస్తులు ధరించకూడదు.



ఇద్దరు గంజాయి నిందితుల అరెస్టు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): గంజాయి రవాణా కేసులో తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని విశాఖ రైల్వే పోలీసులు తెలిపారు. కాకినాడ జిల్లా తిమ్మాపురానికి చెందిన కొప్పిశెట్టి రాజేష్, తాడేలు నాగ వెంకట శేషులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకర్ నడుపూరు విద్యార్థిని



ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన గీతికను అభినందిస్తున్న నడుపూరు హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్ తదితరులు

పెదగంట్యాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ఫలితాల్లో నడుపూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.గీతిక జిల్లాస్థాయిలో మొదటి ర్యాంక్, రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. పాఠశాలకు చెందిన మరో 21 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ర్యాంకుల్లో ఇదే పాఠశాలకు చెందిన టి.చరణ్ మూడో ర్యాంక్, కె.ఉజ్వల నాలుగో ర్యాంక్, సోనీకుమారి పదో ర్యాంకు సాధించారు. జిల్లా వ్యాప్తంగా 121 స్కాలర్‌షిప్పులు ఉంటే ఒక్క నడుపూరు హైస్కూల్‌కు 21 వచ్చాయని, ఇది పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి మూడో ర్యాంక్ సాధించిన గీతిక ఇంటికి వెళ్లి మరీ బాలికను శాలువాతో సత్కరించి అభినందించారు.

హోటల్స్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ కార్యవర్గం



అసోసియేషన్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు వీరే

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. నగరంలోని ప్రముఖ హోటల్‌లో శుక్రవారం జరిగిన అసోసియేషన్ సమావేశం ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంవీ పవన్‌కార్తీక్, కార్యదర్శిగా జయదీప్ బిశ్వాస్, కోశాధికారిగా ఆర్.వెంకటరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎడ్వయిజరీ బోర్డు సభ్యుడిగా డాక్టర్ ఎస్.ప్రశాంత్ ఎన్నికయ్యారు. రాష్ట్రంలో టూరిజం అండ్ హాస్పిటాలిటీ ఇండస్ట్రీని అభివృద్ధి చేయాలని నూతన కార్యవర్గం నిర్ణయించింది. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు తీసుకోవాలని నిర్ణయించింది.

పోలీస్ వెల్ఫేర్ పెట్రోలు బంక్ నిర్వహణ తీరుపై సీపీ ఆరా



పోలీసు పెట్రోలు బంక్‌ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి

పెదగంట్యాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ బీసీ రోడ్డులోని పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం సాయంత్రం సందర్శించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సహకారంతో నగర పోలీస్ శాఖ ఈ బంక్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్న తీరును సీపీ స్వయంగా పరిశీలించారు. పెట్రోల్ బంక్‌లోను, పరిసరాల్లోను ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల పనితీరు, వాటి ఫుటేజీలు భద్రపరుస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు.

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ టోర్నీలో నగర క్రీడాకారులకు పతకాలు

» జాతీయ సీనియర్ పవర్ లిఫ్టింగ్ టోర్నీకి ఎంపిక

విశాఖపట్నం స్పోర్ట్సు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ టోర్నీలో నగరానికి చెందిన లిఫ్టర్లు పతకాలు సాధించి జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నీలో పురుషుల 83 కిలోల విభాగంలో బి.అనిల్‌కుమార్ అద్భుతమైన ప్రతిభ చూపి స్క్వాడ్‌లో 325 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 202.5 కిలోలు, డెడ్ లిఫ్టులో 302.5 కిలోల బరువెత్తి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. మహిళల 69 కిలోల విభాగంలో యు.నాగప్రగతి అనూహ్యంగా రాణించి స్క్వాడ్‌లో 140 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 45 కిలోలు, డెడ్ లిఫ్టులో 125 కిలోల బరువెత్తి స్వర్ణ పతకం, 76 కిలోల విభాగంలో ఎ.మాధురి స్క్వాడ్‌లో 170 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 82.5 కిలోలు, డెడ్ లిఫ్టులో 150 కిలోల బరువెత్తి స్వర్ణ పతకం సొంతం చేసుకున్నారు. మహిళల 63 కిలోల విభాగంలో జీఎస్‌వీ.సింధూష రజత పతకం, 69 కిలోల విభాగంలో జి.సి.ఆర్.అనూష రజత పతకం సాధించారు. పతకాలు సాధించిన లిఫ్టర్లు ఈ నెల 20 నుంచి కర్ణాటకలో జరగనున్న జాతీయ సీనియర్ పవర్ లిఫ్టింగ్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి పి.వి.సంజీవ్ తెలిపారు. రాష్ట్ర స్థాయి టోర్నీలో పతకాలు సాధించి జాతీయ పోటీలకు అర్హత సాధించిన లిఫ్టర్లను పవర్ లిఫ్టింగ్ సంఘం ప్రతినిధులు ఎం.ప్రభాకరరావు, ఎస్.సూర్యనారాయణ, సకల కోటేశ్వరరావు, డాక్టర్ వై.శ్రీనివాసరావు, శేషుబాబు అభినందించారు.



రాష్ట్ర స్థాయి టోర్నీలో పతకాలు సాధించిన లిఫ్టర్లతో సంఘం ప్రతినిధులు

వాడీవేడిగా కౌన్సిల్

(5వ పేజీ తరువాయి)

రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌ను నియమించినందుకు కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తిగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు కనెక్టివిటీ, నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ పీలా గోవిందను కౌన్సిల్‌లోకి ఏ హోదాతో అనుమతించారని ప్రశ్నించారు. ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్‌గా ఉన్న ఆయన్ను ప్రత్యేక ఆహ్వానితుడిగా కౌన్సిల్ సమావేశాలకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని జీవీఎంసీ కార్యదర్శి బీవీ రమణ వివరణ ఇచ్చారు.

జనసేన ఫ్లోర్‌లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి మాట్లాడుతూ గతంలో కేకే రాజు, ఆడారి ఆనంద్ వంటి వారు జీవీఎంసీ కార్యకలాపాల్లో జోక్యం చేసుకునేవారని, కూటమి ప్రభుత్వంలో అనధికార వ్యక్తుల జోక్యానికి ఆస్కారం లేదన్నారు. 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ మాట్లాడుతూ తన వార్డులో ప్రభుత్వ భూమి కబ్జా అయిపోతోందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత మాట్లాడుతూ తన వార్డులోని అనేకప్రాంతాల్లో ఆకతాయిలు, చిల్లర దొంగల బెడద ఎక్కువగా ఉన్నందున లైటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్‌జైన్ మాట్లాడుతూ పాతజైలు రోడ్డులోని ఫుడ్‌కోర్టును తొలగిస్తామని ఏడాది కిందట కౌన్సిల్ తీర్మానం చేసినా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీలో కూడా కొంతమంది ఘోస్ట్ ఉద్యోగులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై అధికారులు దృష్టిసారించి ఉద్యోగానికి రాకున్నా జీతం తీసుకుంటున్నవారి సంగతి తేల్చాలని సూచించారు. 68వ వార్డు పరిధిలో విశాఖ డెయిరీ వ్యర్థాలను వెనక్కి వదిలేస్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నందున ప్రత్యేకంగా డ్రెయిన్ నిర్మించాలని కోరారు. గాజువాక నుంచి ఎలమంచిలి వరకూ రాష్ట్ర రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని, త్వరలోనే యువ అధికారిని జీవీఎంసీ కమిషనర్‌గా నియమిస్తారని సభకు తెలిపారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ నాలుగు నెలలుగా కమిషనర్ లేకపోవడం సరికాదని, దీనిపై కార్పొరేటర్లతోపాటు ఎమ్మెల్యేలంతా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిద్దామని ప్రతిపాదించారు. రోడ్లను తవ్వేసి సరిగా పూడ్చడం లేదని ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్లు 25 శాతం లెస్‌కు ఎలా టెండర్ వేస్తున్నారని, దీనిలో ఇంజనీరింగ్ అధికారుల పాత్రపై ఆరోపణలు ఉన్నాయన్నారు.

జోన్-8 పరిధిలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన డి.వెంకటరావు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అంశంపై 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆస్తి పన్ను విధించినట్టు ఆరోపణలు ఉన్నందున వాటిపై సమగ్ర విచారణ జరిగేంత వరకు అనుమతించవద్దంటూ కోరడంతో ఆ అంశాన్ని వాయిదా వేస్తున్నట్టు మేయర్ ప్రకటించారు. మేహాద్రిగెడ్డ, ముడసర్లోవ వద్ద స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు నుంచి జీవీఎంసీ నేరుగా విద్యుత్ కొనుగోలు చేసే అంశంపై ఆసక్తికరమైన చర్చ జరిగింది. జనసేన, టీడీపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు గడువు ముగిసిందని, అయినా స్మార్ట్ సిటీని జీవీఎంసీ కొనసాగించాలని యత్నించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. జీవీఎంసీ ఆస్తులను తాకట్టుపెట్టి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చుతున్నామని, ఆ పనులపై స్మార్ట్‌సిటీ పెత్తనం సాగుతుండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏడాదిలో గరిష్ఠంగా రూ.500 కోట్లు విలువైన పనులు జరిగితే స్మార్ట్ సిటీ కింద రూ.వెయ్యి కోట్లు పనులు జరుగుతున్నాయని, ఆ నిధులన్నీ ఒక ప్రైవేటు వ్యక్తి ఆధ్వర్యంలోనే ఖర్చు పెడుతుండడంతో ఏదైనా జరిగితే జవాబుదారీ ఎవరని ప్రశ్నించారు. తక్షణం స్మార్ట్ సిటీ ప్రాజెక్టులను జీవీఎంసీ స్వాధీనం చేసుకోవాలని, స్మార్ట్ సిటీకి కొత్తపనులు అప్పగించవద్దని కోరడంతో సోలార్ విద్యుత్ కొనుగోలు అంశాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

జోన్‌ల పునర్విభజన అంశంపై కార్పొరేటర్లు కొందరు అభ్యంతరం తెలిపారు. దీనికి ఇన్‌చార్జి కమిషనర్ వివరణ ఇస్తూ పరిపాలన సౌలభ్యం కోసమే నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులు జోన్‌ల పునర్విభజన ప్రతిపాదన చేశారన్నారు. ఈ అంశంపై కార్పొరేటర్లకు అవగాహన కల్పించిన తర్వాత వచ్చే అజెండాలో పెట్టాలని మేయర్ ఆదేశించారు. టేబుల్ అజెండాలోని ముఖ్యమైన అంశాలను చర్చించడానికి సమయం లేకపోవడంతో వచ్చే సమావేశంలో చర్చించాలని మేయర్ ప్రతిపాదించగా, సభ్యులంతా అంగీకరించారు.

సమూల మార్పుల దిశగా ఏయూ

» విభాగాలకు నూతన డీన్, డైరెక్టర్ల నియామకం



ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

సిరిపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : సమూల మార్పుల దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం పరిపాలనకు సంబంధించి డీన్‌లను, డైరెక్టర్లను పూర్తిస్థాయిలో మార్పుచేశారు. నూతనంగా డీన్ ఫ్యాకల్టీ అఫైర్స్, డీన్ అవుట్‌రీచ్ డీన్ అలుమ్ని రిలేషన్స్, డీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ చీఫ్ కో-ఆర్డినేటర్ స్పాట్ వాల్యుయేషన్ వంటివి ఏర్పాటు చేశారు. అనంతరం అకడమిక్ సెనేట్ మందిరంలో ప్రిన్సిపాల్ బోధనా సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ పరీక్షల మూల్యాంకన విధానాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఏయూను పూర్వ విద్యార్థులతో అనుసంధానించడం, వారి సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా వర్సిటీ పరిపాలనలో సంస్థాగత మార్పులు చేపడుతున్నట్టు తెలిపారు. నూతనంగా నియమితులైన అధికారుల వివరాలను ఆయన వెల్లడించారు. డీన్ ఫ్యాకల్టీ ఎఫైర్స్‌గా కె.రాంబాబు, అకడమిక్ అఫైర్స్ కె.శ్రీనివాసరావు, డీన్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ వి.మల్లికుమారి, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఓపెన్ లెర్నింగ్ డి.అప్పలనాయుడు, పీజీ అండ్ ప్రొఫెషనల్ ఎగ్జామినేషన్స్ బి.మునిస్వామి, అలుమ్ని రిలేషన్స్ పి.శ్యామల, డీన్ అవుట్‌రీచ్ కె.రమాసుధ తదితరులను నియమించారు.

ప్రతిభా అవార్డులకు 38 మంది విద్యార్థుల ఎంపిక

మద్దిలపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డులను అందించనుంది. ఇందులో భాగంగా ఒక్కో విద్యార్థికి రూ.20 వేల నగదు, ప్రశంసా పత్రం ప్రదానం చేయనుంది. జిల్లా నుంచి 38 మందిని అవార్డులకు ఎంపిక చేశారు. వీరిలో ప్రైవేట్ కళాశాలల నుంచి 32 మంది, ప్రభుత్వ కళాశాలల నుంచి ఐదుగురు, ఎయిడెడ్ కళాశాల నుంచి ఒక విద్యార్థి ఉన్నారు. ఎస్టీ 6, ఎస్సీ 6, బీసీ 8, మైనార్టీ 6, జనరల్ 6, దివ్యాంగుల కోటలో ఆరుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డులు ప్రదానం చేయనున్నారు. ప్రతిభా అవార్డుల్లోనూ బాలికలదే పైచేయిగా నిలిచింది. 29 మంది బాలికలు, 9 మంది బాలురు ప్రోత్సాహకాలు అందుకోనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయం బ్యాంక్ ఖాతాలో రూ.7.60 లక్షలు జమ చేసింది. ఎంపికైన విద్యార్థుల పేరుతో చెక్కులు కూడా సిద్ధం చేశారు. ఈ నెల 9న గురజాడ కళాక్షేత్రంలో ప్రతిభా అవార్డులు ప్రదానం చేస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మజ్జి ఆదినారాయణ తెలిపారు.

గిరిజనుల అభ్యున్నతికి చేయూత

» డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు



నాబార్డ్ అధికారులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధాన్యాలు, చింతపండు తదితర పంటలు పండించేందుకు డీసీసీబీ తగిన చేయూత ఇస్తూ, రాయితీతో కూడిన రుణసౌకర్యం కల్పిస్తుందని డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు అన్నారు. విజయవాడ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన ఉన్నతస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. డీసీసీబీ పరిధిలోని రైతులకు ఇచ్చే రుణాలపై సబ్సిడీ పెంచాలని, చిన్న, సన్నకారు రైతులకు ఇచ్చే పంటరుణాల పరిమితి పెంచాలని సూచించారు. జాతీయ బ్యాంకుల మాదిరి రైతులకు మెరుగైన సేవలందించేందుకు డీసీసీబీ శాఖలు కృషిచేయాలని సూచించారు. నాబార్డ్ అధికారులు స్పందిస్తూ త్వరలోనే గిరిజన ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి తగు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. నాబార్డు వైజాగ్ సీఈఏ డీవీఎస్ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

9న ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ మేళా

కంచరపాలెం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో ఈ నెల 9న అప్రంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, జోన్-1 ఉపసంచాలకుడు ఆర్.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థుల కోసం ఈ మేళా నిర్వహించనున్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనవచ్చునన్నారు. అభ్యర్థులు 25 ఏళ్లలోపు వయసు వారై ఉండాలన్నారు. మేళాలో కోరమండల్, జయభేరి, ఎస్ఆర్ఎం, జెర్సీ డెయిరీ, యునైటెడ్ హార్డ్‌వేర్ కార్పొరేషన్, సంపత్ హైడ్రో టెక్నాలజీస్, హోటల్ గ్రాండ్‌బే తదితర సంస్థలు పాల్గొంటాయి. అభ్యర్థులు 9న ఉదయం 9 గంటలకు అన్ని ధ్రువపత్రాలతో హాజరుకావాలని శ్రీకాంత్ సూచించారు.

ప్రత్యేక రైళ్లు పొడిగింపు

విశాఖపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ప్రస్తుతం విజయనగరం మీదుగా ఉధ్నా-ఖుర్దారోడ్డు మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలు సర్వీసులను పొడిగిస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఉధ్నా-ఖుర్దారోడ్డు ఎక్స్‌ప్రెస్ (09059) జులై 9 నుంచి 30 వరకు, తిరుగు ప్రయాణంలోని ఖుర్దారోడ్డు-ఉధ్నా ఎక్స్‌ప్రెస్ (09060) జులై 11 నుంచి ఆగస్టు 1 వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

అమృతసర్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు థర్డ్ ఏసీ కోచ్

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉం చుకుని విశాఖ-అమృత్‌సర్ మధ్య రాకపోకలు సాగించే రైళ్లకు తాత్కాలికంగా ఒక థర్డ్ ఏసీ కోచ్‌ను అదనంగా జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. దీంతో ఈ నెల 10న విశాఖ-అమృతసర్ ఎక్స్‌ప్రెస్‌కు (208 07), ఈ నెల 16న తిరుగు ప్రయాణంలోని అమృతసర్-విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు (20808) అదనపు థర్డ్ ఏసీ కోచ్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.